యేసుక్రీస్తు అందరికి ప్రభువు ★

RNI APTEL / 2006 / 17980
POSTAL REGD.NO. VSP - 142 / 2015-2017

# క్రైస్తవనాడు

₹: 5

ఆధ్యాత్మిక, సామాజిక వార్తా పక్షపత్రిక

**CHRISTAVANAADU**
TELUGU FORTNIGHTLY
REGD. NEWS PAPER

POST BOX NO. : 2, OLD DAIRY FARM POST,
ADARSHNAGAR, VISAKHAPATNAM - 530 040.
A .P, INDIA. Call : 9346960601, 9490866640.
christavanaadu@gmail.com & christavanaadu1@yahoo.co.in

సంపుటి : 9 సంచిక : 20
ఎడిటర్ : వై.కనకరాజు
2015 ఆగస్టు 1-15 పేజీలు : 8

PUBLISHED FROM
**VISAKHAPATNAM**


రాబోవు దినములలో చిరకాలము వరకు నిత్యము సాక్ష్యార్థముగానుండునట్లు నీవు వెళ్లి వారి యెదుట పలకమీద దీని వ్రాసి గ్రంథములో లిఖింపుము. ★
వచ్చుతరము తెలిసికొనునట్లుగా ఇది వ్రాయబడవలెను సృజింపబడబోవు జనము యెహోవాను స్తుతించును. ★
ఈ మాటలు నమ్మకమును నిజమునైయున్నది గనుక వ్రాయుమని ఆయన నాతో చెప్పుచున్నాడు. ★

మర్మగర్భ వివరణలు.. అనేక ప్రశ్నలకు.. సందేహాలకు
సమాధానాలు ఒకే చోట

క్రైస్తవనాడు

**సంచలనం!**

ఆర్టికల్స్‌లో..!
చదవండి! అనేకులతో పంచుకోండి!!
పేపరు మరింత విస్తరించేట్లు మీ కుటుంబ ప్రార్థనల్లో గుర్తుచేసుకోవాలని కోరుతున్నాం.
- ఎడిటర్





ఈ దేవుడు సదాకాలము మనకు దేవుడైయున్నాడు మరణ పర్యంతము ఆయన మనలను నడిపించును. ★

**అతని (పిలాతు) భార్య-నీవు ఆ 'నీతిమంతుని' జోలికిపోవద్దు... ★**

ప్రపంచ చరిత్రలో ఎందరో మహానుభావులను గురించి చదువుతాం. అందు శూరులు, ధీరులు, ధర్మాత్ములు, మత ప్రభోధకులు, పద్య, గద్య, నిష్ణాతులు, నిష్ఠాగరిష్టులు, త్యాగశీలురు, సేవాతత్పరతగలవారెందరో ఉన్నారు. ఇది జగమెరిగిన నిజం. వారందరిలో యేసుక్రీస్తుదో ప్రత్యేకతన్నది సత్యదూరంగాదు. ఆయనే చరిత్రకు మూల పురుషుడైనారు.

ఆయన పేరట చరిత్ర క్రీస్తుపూర్వంగాను, క్రీస్తుశకంగాను విభజింపబడింది. దాన్ని బట్టే ప్రపంచం నడుస్తోందన్నది కాదనలేని నిజం. అయితే బైబిలునందు ఆయనను 'నీతిమంతుని'గా చూడగలం. ఇలా ఓ వ్యక్తిని గురించి నీతిమంతుడని ఆ వ్యక్తి చరిత్రను తెలుపుతూ వ్రాయబడిన మరో పుస్తకం లోకంలో ఎక్కడా లేదంటారు క్రైస్తవపండితులు. 2



మరణం మానవునికి ... మాధవునికి కాదు
- సత్యసాయి



'శ్రమ' మనలోనున్న పనికిరానివన్నీ తీసేస్తుంది
- బిషప్.ఎం.ఎ.పాల్,
విశాఖపట్నం




'కళ' అంటే బ్రతుకునిచ్చేదే అనుకోకు. బ్రతుకు నేర్పేది కూడా.
- కోట శ్రీనివాసరావు
(కృష్ణం వందే జగద్గురుం చిత్రంలో)

**లోకోక్తులు**

- ➤ స్వేచ్ఛను, సమానత్వాన్ని, సహోదరత్వాన్ని ప్రభోదించే మతాన్ని నేను ఇష్టపడతాను. - డా.బి.ఆర్.అంబేథ్కర్.
- ➤ మనస్ఫూర్తిగా పని చేయని వారు జీవితంలో విజయాన్ని సాధించలేరు. - అబ్దుల్ కలాం.
- ➤ బహిరంగంగా కనబడే మురికి గుంటలకన్నా మనసులో మాలిన్యంకల వ్యక్తులే జాతికి ఎక్కువ ప్రమాదం. - సర్వేపల్లి రాధాకృష్ణ.

**ఆంధ్రప్రదేశ్ NORTH EAST WEST SOUTH తెలంగాణ**



## విజయవాడే పాలనకు కేంద్రం!

హైద్రాబాద్ నుంచి ఎపి పాలనకు సియం చంద్రబాబు స్వస్తి చెప్పనున్నారనే తెలుస్తోంది. పాలనంతా ఇక నుంచి విజయవాడనుంచే చేయనున్నారన్నది సుస్పష్టంగా కనిపిస్తోంది. అది ఎపి కి మేలు చేస్తుందనే విశ్లేషకులంటున్నారు. పెట్టుబడులు పెరగడానికి అదెంతో దోహదపడుతుందనీ వారంటున్నారు. ఉద్యోగస్తుల, మినిస్టర్ల ఆలోచనెలా ఉన్నాయోమరి అన్న చర్చ విజయవాడ ప్రాంతీయుల్లోనే కాదుగాని ఇతర జిల్లాల్లోను జరుగుతోంది.

**టిప్**

కొవ్వొత్తులను వెలిగించే ముందు వాటి పైభాగాన కాస్త ఉప్పురాస్తే ఎక్కువ సమయం వెలుగుతాయి.

**లోకోక్తులు :**

- ➤ పరిస్థితులు మానవుడి ఆధీనంలో ఉండవు. అయితే అతడి ప్రవర్తన మాత్రం అతడి ఆధీనంలోనే ఉంటుంది. - బెంజమిన్ డిజ్రాయెలి.
- ➤ నువ్వు ధైర్యంగా ఒక్క అడుగు ముందుకువేస్తే విజయం పది అడుగులు ముందుకు వస్తుంది. - రవీంద్రనాథ్ ఠాగూర్.



డాక్టర్లు ఎందరో.. కాని
ప్రజల గుండెల్లో నిలచి వున్నది
నర్సు అయిన ఫ్లోరెన్స్ నైటింగేల్ మాత్రమే
మానవ సేవయే మాధవసేవ అన్న మాటకు
అర్థాన్నిచ్చే వృత్తి విద్యా కోర్సు అయిన నర్సింగ్ విద్యను
చదవండి.. చదివించండి..

27 సం॥ల సుదీర్ఘ అనుభవముతో అంతర్జాతీయ ప్రమాణాలతో, అత్యాధునిక లైబ్రరీ ఆధునిక ప్రయోగశాలలతో అపార అనుభవము కలిగిన అత్యుత్తమ భోధనా సిబ్బందితో అన్ని విధములుగా తమ విశేష ప్రతిభను కనుపరుస్తున్న ఎందరో నర్సులను ఈ దేశమునకు ఈ ప్రపంచమునకు అందించిన సెయింట్ లూక్స్ స్కూల్ & కాలేజ్ ఆఫ్ నర్సింగ్‌లో చదవండి, ప్రపంచములోనే మేటి నర్సులుగా మీ బంగారు భవిష్యత్తుకు పునాది వేసుకొనండి.



ఉత్తీర్ణులు అయినవారికి
St. Luke's International Nursing Solutions (SLINS)
కేంపసు రిక్రూట్‌మెంట్ ద్వారా ప్లేస్‌మెంట్ చేయబడును.



ప్రాక్టికల్ ట్రైనింగ్ గవర్నమెంట్ ఆసుపత్రులైన KGH, VGH, MENTAL CARE, ENT, EYE, CHEST HOSPITAL, ప్రైమరీ హెల్త్ సెంటర్లలోను మరియు CORPORATE HOSPITALS MANIPAL, INDUS & APOLLO HOSPITALS లో శిక్షణ యివ్వబడును.

ST. LUKE'S SCHOOL AND COLLEGE OF NURSING
#49, Daspalla Hills, Visakhapatnam-3, Tel : 0891-2565364, Fax: 6616414
Cell: 9948341493, 9848199414, Email: admin@stlukesindia.org
www.stlukesindia.org


మరిన్ని వివరాలు 8వ, పేజీలో..

'క్రైస్తవనాడు'

క్రీ.శ.2015 ఆగస్టు 16-31 పేపరు 'సంచలనం' ఆర్టికల్స్‌తోబాటు గత సంవత్సరాల నుంచి 'సంచలనాత్మక' బైబిలు వివరణలున్న ఆర్టికల్స్‌ను కలుపుతూ ఓ ప్రత్యేక 'క్రైస్తవనాడు' విడుదలవబోతోంది! అతి త్వరలోనే అది విడుదలయ్యేట్లు మీ మీ కుటుంబ ప్రార్థనల్లో గుర్తుచేసుకోగలరని మనవి. సంచలనాత్మక వివరణలన్నీ సత్యానుకూలంగానే ఉంటూ దుర్బోధకుల నోళ్లు మూయిస్తాయి.. తిరిగి ప్రశ్నించలేని విధంగా ఆ వివరణలు ఉంటాయి. అందుకు మునుపటి 'క్రైస్తవనాడు'లోని రచనలే సాక్ష్యాలు. దుర్బోధకులు ఎంతటివారైనా వారు దేవుని యెదుట అనగా వాక్యం యెదుట తమ్మును తాము తగ్గించుకొంటారన్న ఆశ కలిగిన పాఠకుల మాటలే మాకోబలం
- ప్రేమతో బ్రదర్ వై.కనకరాజు.


| | | | | | |
|---|---|---|---|---|---|
| ...సాతాను విత్తిన గురుగులు! | 2 | సరిచేసుకోవాలి! | 2 | దేవాసక్తి | 3 |
| Shaping History Through Prayer and fasting | 4 | అజాగ్రత్త | 5 | దేవునికో భాష? | 6 |
| చల్లబడిన..చచ్చుబడిన సేవలు! | 7 | ఆరాధన ఆదివారమేనా...?! | 7 | సత్యమేంటో తెలిపేందుకు...! | 7 |


సహోదరులు ఐక్యత కలిగి నివసించుట ఎంత మేలు ఎంత మనోహరము ★




యేసుక్రీస్తు 'నీతిమంతుడు'. ఇది బైబిల్ సాక్ష్యం. అందుకు సంబంధించిన కొంత వివరణే మీరిప్పుడు చదువబోయే 'నీతిమంతుడు'.

ఒకరిని గురించి ఇంకొకరు చెప్పేదే సాక్ష్యం. అలాగే ఒకరిని గురించి మరొకరైనా, సంస్థలైనా, నాయకులైనా, పాలకులైనా ఇచ్చే కితాబు ఎన్నదగినదైయుంటుంది. ఇక బిరుదుల గురించి చెప్పనక్కరేలేదు. లోకంలో ఎన్నో రకాలుగా ఉన్నతంగా జీవించే వారిని గురించి ఎంతో గౌరవించి మాట్లాడుట మనకు తెల్సిందే. ఎంత గౌరవించినా ఎదుటి వ్యక్తిని గురించి 'నీతిమంతుడు' అని చెప్పేందుకు సాహసించుట బహుకష్టతరం. చరిత్ర కలబోసిన గ్రంథం బైబిల్లో మాత్రం 'నీతిమంతుడు' అని ప్రభువైన యేసుక్రీస్తుని గురించి వ్రాయబడింది. అదే బైబిలు చాలామందిని నీతిమంతులంటుంది. వారికి యేసుకి మధ్య ఉన్న తేడా ప్రత్యేకమైంది.

దేవుడు చాలా మందిని వారి వారి క్రియలను బట్టి నీతిమంతులుగా బైబిలు ద్వారా సాక్ష్యమిచ్చారు. అందు నోవాహు నుంచి అబ్రహాము తదితరులెందరో పాత నిబంధనలో కన్పడతారు. మరియ భర్త, యేసు తండ్రియైన యోసేపు మొదలుకొని క్రీస్తుని నమ్మిన వారందరిని గురించి నీతిమంతులని దేవుడు ఇచ్చిన సాక్ష్యాన్ని ఆయా గ్రంథ రచయితలు నూతన నిబంధనలో వ్రాసారు. పాత, క్రొత్త నిబంధనల్లో కన్పడే నీతిమంతులు దేవుని వలన బహిరంగ పర్చబడ్డారు. ఇది క్రైస్తవులకు ఆశ్చర్యానందాలను కల్గించే విషయం. అందుకు బైబిల్లో వ్రాయబడిన వాటిపై వారికి పట్టుండాలి.

ఓ వ్యక్తిని గురించి మరోవ్యక్తి 'నీతిమంతుడు' అని 'పూర్ణ మనస్సుతో' సాక్ష్యమివ్వలేదన్నది ఎంతైనా నమ్మదగిందే. ఈ విషయం ముందే చెప్పుకున్నాం. యేసుక్రీస్తు మాత్రం అందుకు భిన్నం. అదెట్లు అన్పిస్తుందా?! యేసుక్రీస్తు సర్వమానవాళి పాపక్షమాపణ కొరకు రక్తం చిందించే సమయం ఆసన్నమైనప్పుడు జరిగిన ఓ సంభవమే అందుకు సాక్ష్యం. ఆయన 'నీతిమంతుడు' అని సాక్షమిచ్చి పలికినది సామాన్యురాలు కాదన్నది గమనార్హం. యేసుని శిక్షించే లేక విడిచిపెట్టే అధికారం కల్గిన వ్యక్తికి భార్య. ఓ ఘనురాలు యేసుని 'నీతిమంతుడు' అని సాక్ష్యమిచ్చినట్లు చరిత్రలో ఎవరిని గురించి ఎవరూ సాక్ష్యమివ్వలేదన్నది అనేకమంది క్రైస్తవపండితుల అభిప్రాయం. మన స్నేహితులైనా, తుదకు కుటుంబీకులైనా మన గురించి పూర్ణ మనస్సుతో నీతిమంతులమని చెప్పగలరా అని ఎవరికి వారే ప్రశ్నించుకుంటే చాలు! జవాబు దొరికేస్తుంది. ఓ ఘనురాలైన స్త్రీ యేసుని గురించి చెప్పిన దేవుని మాటతో ఈ వివరణ మొదలైంది.'నీతిమంతుడు' అని యేసుని గురించి ఆసాతం వ్రాయబడిందేమీరిప్పటి వరకు చదివారు.

'నీతిమంతుడు' యేసుక్రీస్తు అని బైబిలు బయల్పరచిన విధానం అపూర్వం. ఆ 'నీతిమంతుడు' చిందించిన రక్తమే మాబోటి కోట్లాదిమందిని 'నీతిమంతులు'గా మార్చిందన్న బైబిలు సాక్ష్యమే. ఈ వచనం...

**ఆయన కృపచేతనే, క్రీస్తుయేసునందలి విమోచనము ద్వారా, నిర్హేతుకముగా నీతిమంతులని తీర్చబడుచున్నారు.** ★

యేసుక్రీస్తుని నమ్మిన వారియెడల దేవుడు ఏర్పరచిన ఆ ప్రణాళిక ఆయన ఉచిత కృప సుమా! మేం కోరలేదు. మా పుట్టుకకు వేల సంవత్సరాల క్రితమే జరిగిన సంభవమది. అట్టి ఉచిత కృపకు అందరూ అర్హులే! కేవలం యేసుక్రీస్తుని నమ్మితేచాలు, ఆ కృప లభ్యం! నమ్మాలంటే ఆచార వ్యవహారాలతో కాదుగాని, బైబిలు చెప్పినదాన్ని చదివి, గ్రహించి ఆచరించాలి. అందు మూఢభక్తి కి, మతమార్పిడికి తావేలేదు.

యేసుని నమ్మాలంటే కేవలం మనస్సు మారుటే. మతం మారుట కాదన్నది బైబిలును, అందున్న దేవుని సంకల్పాన్ని ఎరిగిన వారిమాట. మతం మనిషికి సంబంధించినది. హృదయం దేవునిది. అది మంచితోనిండాలి. ఆ మంచి దేవుని మాటలే గావాలి. ఆ మాటలు బైబిల్లో సంపూర్ణం. అందుకు సాక్ష్యంగా యేసుక్రీస్తు దేవుడొక్కడే 'మంచివాడు' అన్నారు. దాన్ని కాదనగల ఆస్తికులుంటారా?! ఉండరుగాక ఉండరు. అందువల్ల మంచివాని మాటలు ఆయనకు చెందిన మన హృదయాల్లోనిండాలి. హృదయం నిండినదానిబట్టి నోరు మాట్లాడుతుందని యేసు లోకానికి చెప్పారందుకే. మన హృదయాలు ఆయా మాటలతో నిండుతుండాలి.. భావితరాలకు అవి దిశా నిర్దేశాలుగావాలి. అట్టి ఘనమైన వాక్యాలున్న బైబిలు ద్వారా బ్రతుకుల్ని దిన దినం ప్రభావితం చేస్తూ మంచి పౌరులుగా తన'లోకాన' జీవింపజేస్తున్న 'దేవునికి స్తోత్రము' అని క్రైస్తవులు స్తుతిస్తూనే ఉన్నారు.. ఉంటారు. లోకాన అలా జీవింపజేస్తూ, మరణాంతరం 'పరలోకాన' చేర్చే దేవున్నే మేం కలిగున్నామన్న నిరీక్షణతో జీవించే క్రైస్తవజీవితాలు లోకస్తులను ఆలోచింపజేయగలగాలి. అలా జీవిస్తేనే 'దేవుని పని' మన శరీరాల్లో మనం నెరవేర్చినట్లు. ఇది బైబిల్లో దేవుని మనసెరిగిన వారి మాట. క్రైస్తవులందరికి ఇది శిరోధార్యమవాలి. అప్పుడే యేసుక్రీస్తు 'నీతిమంతుడు' అన్పించుకున్నట్లే మనం కూడా నీతిమంతులమని 'నరలోకాన' అన్పించుకోగలం.

యేసుని బట్టి నీతిమంతులమని 'పరలోక' సాక్ష్యం మనకుండనే ఉంది. 'పరలోక' 'నరలోక' సాక్ష్యాలు రెండూగల క్రైస్తవ జీవితాలెంతో ధన్యకరములు. అట్టి జీవితాలు మనకు, మన మాటలు విన్న అందరికీ 'కడవరకు' ఉండేలా ప్రార్థిద్దాం.. సువార్త ప్రకటిద్దాం. నీతిమంతుడైన 'దేవునికి స్తోత్రము'.

బైబిల్లోగల ఇటువంటి అనేక నిగూఢాంశములను పాఠములుగా నేర్చుకునే అవకాశం కోసం 'క్రైస్తవనాడు'ను ఉత్తరాల ద్వారా సంప్రదించండి. దేవున్ని 'ఎరుగుటయే' నిత్యజీవం జాగ్రత్త సుమా! అపుడే సకలాశీర్వాదాలకు మన శరీరం నిలయమౌతుంది. అందుక్కారణం.. వాక్యరూపాన ఉన్న దేవుడే మనలో నిండుతుంటారు కాబట్టి. ఇది బైబిలిచ్చే భరోసా. పొందేందుకు క్రైస్తవులందరూ బైబిలు చదివి గ్రహించి ఆచరణలో చూపాలి. – బ్రదర్ వై.కనకరాజు

**క్రైస్తవనాడు పేపర్లో పతాక శీర్షికలుగా తొలినాళ్లనుంచి తండ్రియైన దేవుని, ప్రభువైన యేసుని అనేక పేర్లతో మహిమపరుస్తున్నప్పుడు మనలో కొందరిలా ఇతరుల గ్రంథాల, విశ్వాసాల జోలికి వెళ్లడంలేదు. తద్వారా అనవసర వివాదాలకు దూరంగా ఉంటున్నాం. ఇది సువార్త ప్రకటనలో 'క్రైస్తవనాడు' తొలినాళ్లనుంచీ చూపుతున్న మాదిరి. ఆ విధంగా అనేకులకు సువార్త ప్రకటిస్తున్నాం. ఇందుకు భిన్నంగా చాలామంది ఇతరుల గ్రంథాలు, విశ్వాసుల జోలికెళ్తూ వివాదాలకు కారణమౌతున్నారన్నది వింటున్నాం. ఇది లేఖన వ్యతిరేకమన్నది బైబిల్లో పట్టున్నవారిమాట. లోపల పేజీల్లో బైబిలుకు సంబంధించిన అనేక వివరణలు ఇస్తూ విశ్వాసులను కాపర్లను బలపరుస్తున్నాం. ఇది క్రైస్తవనాడు ఒరవడి. అందెట్టి సందేహాలు, ప్రశ్నలున్నా కార్యాలయానికి ఉత్తరం వ్రాయండి. మీరు వ్రాసిందాన్నిబట్టి మరింత వివరణ తదుపరి పేపర్లలో ఇస్తాం.**

**-ఎడిటర్**

ఉచితం! ఉచితం! ఉచితం! ఉచితం! ఉచితం! ఉచితం! ఉచితం!

## ముత్యాల సరాలు | కలిమి కన్న ప్రేమ మిన్న

కాలపరిభ్రమణంలో ప్రాపంచిక జీవిత విలువలు పరిపరి విధాల పరిణామం చెంది చిట్ట చివరకు నట్టనడిబజార్న పడి వికృతంగా విలయతాండవం చేసున్నాయి. దైవ ప్రసాదితమైన కలిమికి కొలువుచేస్తూ దైవాన్ని విస్మరిస్తున్నాడు నేటి మానవుడు. సంపన్నులకు విలువ, సంపన్న సాంఘిక వర్గాలకు విలువ, సంపన్న దేశాలకు విలువ. పేదల పట్ల మాత్రం పేలవంగా తేలిపోయే మొసలి కన్నీటి మాటల మూటలు, లేమి గలవారిని ప్రేమగా చూస్తే కలిమి కరిగిపోతుందని భయం.

యేసుక్రీస్తు జీవించిన రోజుల్లో ధనికుడైన యువకుడొకడు ఆయన్ని అడిగాడట; స్వామీ, స్వర్గానికి వెళ్ళాలంటే చేయవలసిన సత్కార్యాలేమిటని. దైవాజ్ఞలను పాటించమన్నాడాయన. ఏ ఆజ్ఞలు? యువకుడి ప్రశ్న. అందుకు యేసు జవాబు; 'నరహత్య చేయరాదు, వ్యభిచరించరాదు, దొంగతనం చేయరాదు, దొంగసాక్ష్యం చెప్పరాదు, తల్లిదండ్రులను గౌరవించాలి, నిన్ను నువ్వు ప్రేమించుకున్నంతగా ఇతరులను ప్రేమించాలి. 'ఇవన్నీ చేస్తున్నాను ఇంకా ఏమైనా'.. ప్రేమించడమంటే ఏమిటో విప్పి చెప్పాడు; నీవు పరిపూర్ణ స్థాయి సాధించాలంటే, నీకున్న ఆస్తి అమ్మి బీదలకు పంచి నీవు నన్ను వెంబడించు". కొండల బండలు క్రిందకు దొర్లగా, గుండెలు పిండిన రక్తస్రావం. చిన్నబుచ్చుకున్న చిన్నవాడు విచారంతో వెనుదిరిగాడు.

ఈ ఉదంతంలో యేసుక్రీస్తు బోధల సారాంశం సంపూర్ణంగా సాక్ష్యాత్కరిస్తుంది. నిన్ను నీవు ఎలా ప్రేమించుకుంటావో నీ చుట్టూ ఉన్నవారిని అలా ప్రేమించు. స్వనీతిని, సంపదను కాదు. దైవాన్ని దైవాజ్ఞలను అనుసరించు. కలిమిని కాదు, దాన్ని కలిగించిన వాణ్ణి పూజించు. ఎన్నో ఇలాంటి ప్రబోధాలున్న గ్రంథం ఒకటుంది. పేరు 'ప్రేమ, సంతోషం, సమాధానం' 306 పేజీలు. యేసుక్రీస్తును గురించి తెలుసుకోవాలంటే మాకు వ్రాయండి. ఆయన జీవిత చరిత్ర ప్రబోధాలు, వాటిపై వ్యాఖ్యలు ఉన్న ఆ పుస్తకాన్ని ఉచితంగా పంపిస్తాం.

నిరీక్షణ

ఇదీ అడ్రసు
పోస్ట్‌బాక్స్ నెం.608,సీతమ్మధార,
విశాఖపట్నం-13.

ఉచితం! ఉచితం! ఉచితం! ఉచితం! ఉచితం! ఉచితం! ఉచితం!

## ...సాతాను విత్తిన గురుగులు!

**1) త్రిత్వము 2) త్రియేక దేవుడు 3) ఏడేండ్ల శ్రమలు 4) యేసురక్తమే జయము; ఎ) సిలువ రక్తమే జయము బి) ప్రభువైన యేసు నామమునకు సంపూర్ణ విజయం కలుగును గాక. సి) అపవాది క్రియలకు అనంత నాశనం కలుగును గాక 5) మధ్యాకాశం 6) రెండవ రాకడ 7) జన్మపాపము**

పైన మీరు చదివిన మాటలన్ని బైబిల్లో లేనివి. ఉన్నట్లే అన్పిస్తాయి. అందుక్కారణం.. వాటిని దేవునికి ఆపాధిస్తూ మునుపటి తరం బోధకులలా బోధించేసారుమరి! దేవుని గురించి బైబిల్లో వ్రాయబడని ఏమాటా మనం పలుకరాదు. సంపూర్ణ వివరాలు తదుపరి 'క్రైస్తవనాడు'ల్లో చదువగలరు. ఈలోపున మీ స్పందన రాసి విశాఖ కార్యాలయానికి పంపగలరు. **(అడ్రస్సు 1 మరియు 3వ పేజీల్లోగలదు.)** **- వాక్యాసక్తిపరుల కోరికపై బ్రదర్ వైకెయార్**

## సరిచేసుకోవాలి!

బైబిల్లో గల వాక్యాల భావము తాము అంతకు ముందు ఎరిగినది తప్పని తర్వాతి కాలంలో తెలిస్తే సరిచేసుకోవాలి. అంతేగాని లోకాతిశయంతో విశ్వాసుల్లో చులకనైపోతామని సమర్థించుకొనేవారు ఎప్పటికీ క్రైస్తవులు కారు.. కాలేరు. – బ్రదర్ వైకెయార్

**టిప్ :** ❑ కూరల్లోంచి కరివేపాకును తీసి పక్కనపెట్టడం మామూలే. ఈ సారి అలా చేయకండి. కరివేపాకులో అపారంగా ఉన్న ఔషధ విలువలు జీర్ణశక్తిని పెంచడమే కాదు. మధుమేహాన్ని నివారించడంలోను సమర్థంగా పనిచేస్తుంది. ముఖ్యంగా కిడ్నీల పనితీరును మెరుగుపరుస్తుంది. అందుకే కరివేపాకును పడేయకుండా తినమనేది. నేరుగా తినలేం అనిపిస్తే మిక్సీలో వేసి ఆ పేస్ట్‌ని మజ్జిగతో కలిపి తాగేయవచ్చు. దీని వల్ల జీర్ణశక్తి కూడా పెరుగుతుంది.

క్రైస్తవనాడు
ఆధ్యాత్మిక, సామాజిక వార్తా పక్షపత్రిక



# దేవాసక్తి

ప్రతివారు తమ తమ ఆలోచనా విధానాలను బట్టి పలురకాల ఆసక్తి కలిగుంటారు. కొందరికి మాత్రం తమ పరిధులను దాటి మంచి చేయాలన్న ఆసక్తి ఉంటుంది. అది మంచిదే. ఏ ఆసక్తి అయినా లోకోపయోగమైన వాటిపై ఉంటేనే సమాజానికి మేలు కలిగిస్తుంది. మనిషిలోనున్న ఆసక్తే అనేక నూతనావిష్కరణలకు నాందిపలుకుతుంది. ఆ ఆవిష్కరణలే ప్రపంచాన్ని సర్వతోముఖాభివృద్ధిలోకి నడుపుతున్నాయి. ఎందరో మహానుభావులు వారికున్న ఆసక్తితో తమ తరం వారికే గాక భావితరాల వారికి అవసరమయ్యే వాటిని కనిపెట్టారు... కనిపెడుతూనే ఉన్నారు. ఆసక్తి లేనివారు ఈ లోకంలో ఏమీ సాధించలేరు. తుదకు తమ ఉనికిని కూడా కాపాడుకోలేరు.ఎవరి ఆసక్తి అయినా ముందుగా వారి కుటుంబాన్ని పురిగొల్పగలిగితే చాలు. సమాజంలో మార్పు దానంతటదే వస్తుంది. కీడు చేసేందుకు ఆసక్తి కనబర్చు వారి జీవితాలెలా ముగుస్తాయోనన్న దానికి చరిత్రే దర్పణం. అందువల్ల చెడు ఆలోచనే ఉండరాదు. సమాజంలో తలిదండ్రులు ఇది పాటిస్తే చాలు. బిడ్డలు భవిష్యత్ నిర్మాణకులవగలరు. ఆధ్యాత్మికంగా చూస్తే ' దేవాసక్తి' కలిగుండాలని బైబిల్ చెబుతుంది. అట్టి ఆసక్తి ఉన్నవారి యెడల దేవుడే 'ఆసక్తి' కలిగుంటారని బైబిలు భరోసానిస్తుంది. దాన్నిబట్టి క్రైస్తవులంగా మనం సంతోషించాలి. మన యెడల దేవునికే ఆసక్తి ఉంటే మన బ్రతుకులను గూర్చి చెప్పేదేం ఉంటుంది! మనల్ని సమాజం ఓ మాదిరిగా తీసుకుంటుంది. చిన్ననాటనుంచే బిడ్డలకు 'దేవాసక్తి'ని పెంపొందించుటకు తలిదండ్రులు తప్పక కృషిచేయాలి. అలా చేయాలంటే ముందుగా తలిదండ్రులు 'దేవాసక్తి'తో జీవించాలి.

**ఇది మునుపటిదే పాఠకుల కోరికపై మరలా ఇవ్వడమైనది**

"ప్రభువు వాక్యము శీఘ్రముగా వ్యాపించి మహిమ పరచబడు నిమిత్తము..... మా కొరకు ప్రార్థించుడి" ★

ఎడిటర్ కుటుంబీకులు వ్రాస్తున్న వివరణలన్నీ అప్పటికి తగినంతమాత్రమే. సంచలనాత్మక విషయాలు, త్వరలో అని ప్రకటించినవి వీలును బట్టి ప్రచురిస్తాం. కాబట్టి రాబోవు సంచికలను మిస్ కాకండి.

వివేకియైనవాడు తన విద్యను దాచి పెట్టును' అన్న బైబిలు వాక్యాన్ని బట్టి వై.కె.రాజు, రవిరాజుల రచనల్లోగల వాక్యాలకు ★ గుర్తు ఇవ్వడమైంది.

'క్రైస్తవనాడు' విస్తరించేందుకు చందాలు పంపి సహకరించండి. మీ అనుదిన కుటుంబ ప్రార్థనల్లో గుర్తుచేసుకోండి. మీ స్నేహితులకు పరిచయం చేసి ప్రోత్సహించండి. మీ పరిచర్యా వివరాలు తెలిపి ప్రచురింపజేసుకోండి.

# దేవుని జ్ఞానం - మానవ విజ్ఞానం

బ్రదర్ వై.లీలా రవిరాజు

బైబిల్ / దేవుని మాట × సైన్స్ శాస్త్రజ్ఞుల / మాట



## ఆయన వాటిని నిత్యస్థాయువులుగా స్థిరపరచియున్నాడు; ఆయన వాటికి కట్టడ నియమించెను; ఏదియు దాని నతిక్రమించదు ★

***సముద్రమట్టాలు పెరుగుతాయి.***

ఒక మీటర్ ఎత్తు పెరిగిన.... బంగ్లాదేశ్‌లో సగం ప్రాంతం మునిగిపోతుంది. మాల్దీవుల్లోని ద్వీపాలు సగానికిపైగా రూపుమాసిపోతాయి. సముద్రతీర ప్రాంతాల్లో ఉన్న నగరాల్లో (ప్రపంచంలోని 15 అతిపెద్ద నగరాల్లో 13 సముద్రతీరప్రాంతాల్లోనే ఉన్నాయి) విపరీతమైన ప్రాణ నష్టం సంభవిస్తుంది.


***వాతావరణ మార్పులు***

భూగోళం వేడెక్కడం వల్ల వచ్చే దుష్పరిణామాల్లో వాతావరణ మార్పుల ప్రభావాన్ని తక్కువ అంచనా వేయలేం. అకాలవర్షాలు.... వరదలు మచ్చుకు కొన్ని నష్టాలు మాత్రమే. దీనివల్ల జరిగే సామాజిక, ఆర్థిక నష్టాలు ఊహించడం కూడా సాధ్యం కాదు భూ వాతావరణాన్ని ప్రభావితం చేయగల ధ్రువప్రాంత మంచు శకలాలు కరగిపోతూండటం, దుబాయి లాంటి ఎడారి దేశంలో వివపరితమైన మంచు కువరడం గ్లోబర్ వార్మింగ్ ప్రభావమే.

***చెలరేగే వ్యాధులు....***

వాతావరణ మార్పుల కారణంగా చల్లగా ఉన్న భూప్రాంతాలు వెడెక్కడం వల్ల వ్యాధికారక సూక్ష్మజీవులు అక్కడ వృద్ధి చెందుతాయి. ఫలితంగా వ్యాధులు విపరీతంగా ప్రబలుతాయి. సహజసిద్ధమైన రక్షణ వ్యవస్థ లేకపోవడం వల్ల ఈ వ్యాధుల కారణంగా ఆయా ప్రాంతాల్లో విపరీతమైన ప్రాణనష్టం ఏర్పడుతుంది

***ముందు ముందు... మరెన్నో***




సునామీ ఉత్పాతం మన కళ్లముందు నుంచి ఇంకా చెరిగిపోలేదు. భవిష్యత్తు లోనూ సునామీ ప్రమాదం పొంచే ఉంది. 2001లో శాస్త్రవేత్తలు జరిపిన ఒక అధ్యయనం సూపర్ సూపర్ సునామీల గురించి అంచనా వేసింది. కానరీ ద్వీపాల్లోని లాపామా అగ్నిపర్వతం పేలడం వల్ల భారీ స్థాయిలో భూమి కుంగిపోయి..... వంద మీటర్లకంటే ఎత్తైన సముద్రపు అలలు చెలరేగనున్నాయి. వీటివల్ల వాయువ్య ఆఫ్రికా సముద్రతీర ప్రాంతం మొత్తం సముద్రంలో మునిగిపోనుంది! దీని ప్రభావం అమెరికాను కూడా వదిలే అవకాశం లేదు. 10 నుంచి 25 మీటర్ల ఎత్తున్న అలలు అమెరికాలోని మియామీ, న్యూయార్క్, బోస్టన్ వంటి సముద్రతీర పట్టణాలను ముంచెత్తనున్నాయి. ఉత్తర, దక్షిణ అమెరికా ప్రాంతాల్లోని పసిఫిక్ సముద్రంలో సంభవించే భూకంపాలు హవాయి... జాపాన్‌లకు పెనుముప్పుగా పరిణమించనున్నాయి.

సునామీలు పసిఫిక్ మహా సముద్రంలోనే వస్తాయని మనం అనుకుంటున్నాం. అయితే ఇవి ఇక్కడైనా చెలరేగవచ్చు. దక్షిణాసియాలో 1524లో మహారాష్ట్రలోని దబోల్ వద్ద సునామీ ప్రభావం నమోదైంది. ఆ తరువాత కూడా 1762లో మియన్మార్, 1819లో గుజరాత్‌లోని రాన్ ఆఫ్ కచ్‌లో, 1847లో గ్రేట్ నికోబార్ ద్వీపం వద్ద 1881లో కార్ నికోబార్ ద్వీపంలో, 1883లో క్రకటోవా అగ్గిపర్వతం బద్దలవడంతో, తాజాగా 1945లో బెలూచిస్తాన్‌లోని మెక్రాన్ తీరంలో సునామీలు సంభవించినట్లు ఆధారాలున్నాయి.

## టి వి బోధకుల్లారా..!

విశ్వాసుల్ని కనీసం ప్రార్థనైనా చేసుకోనివ్వరా?! మీకు చెబితే అదీ మీరే చేసేస్తారా? వారి గొంతును చనిపోయేవరకు దేవునికి వినబడనివ్వరా? యేసు తన శిష్యులకు ప్రార్థన నేర్పారన్నది మరిచారా? మిమ్మల్నే గ్రుడ్డిగా నమ్మే విశ్వాసులకు ప్రార్థన చేసుకోమని ఇంకెప్పుడు చెబుతారు? అలా చెబితే మీ ఆదాయం పోతుందన్న వ్యాపారాత్మక ధోరణి మీచే అలా చెప్పనివ్వట్లేదా?

– బ్రదర్ వైకెయార్ (మరింత విశ్లేషణ రాబోవు పేపర్లో)

క్రైస్తవనాడు డిటిపి, పేజ్‌మేకింగ్ & డిజైనింగ్ : జె.సి. డిజైన్స్ , మెదక్ & విశాఖ.

సం॥ చందా ₹ 200. చందాదారులకు పెళ్లి, పుట్టినరోజు, స్మారక ప్రకటనలు **ఉచితం!**
చందాదారులకు మాత్రమే రెగ్యులర్‌గా పంపబడుతుంది. పత్రిక అందని చందాదారులు ఉత్తరాల ద్వారా మాత్రమే ఆ సంగతి మాకు తెలియజేయాలి. లేకుంటే మేం బాధ్యత వహించలేం. చందాలు, ప్రకటనలకు సంబంధించిన సొమ్ముకు తగు రసీదు వెంటనే తీసుకొని 9346960601 / 8885362270 నంబర్లకు ఫోన్ చేయండి.

మీ రచనలు, వ్యాసాలు, ప్రసంగాలు, కవితలు, పద్యాలు, ఏవైనా సరే మేము ప్రచురించాలంటే భారతదేశ సార్వభౌమత్వానికి, భారత రాజ్యాంగానికి భిన్నంగా ఉండరాదు. లోకోక్తులు, టిప్స్, జనరల్ స్టడీ బిట్స్ సేకరణలు, అలాగే మునుపటి సంచికల్లో గల కొన్ని శీర్షికలు అనేక మంది పాఠకుల కోరికపై మరలా వీలును బట్టి ఇస్తున్నాం. అందువల్ల కొన్ని రిపీట్ అవుతున్నాయి. ముందు జరిగినదే ఇప్పుడును జరుగును; జరుగబోవునది పూర్వమందు జరిగినదే; జరిగిపోయినదానిని దేవుడు మరలా రప్పించును. ★

'క్రైస్తవనాడు'లో ప్రచురించబడే ఇతరుల రచనలు ఆయా రచయిత / రచయిత్రిల వ్యక్తిగత అభిప్రాయాలు మాత్రమే, పత్రిక పాలసీకి ఎటువంటి సంబంధం లేదు. అడ్వర్టైజ్ మెంట్స్‌పై స్పందించే ముందు క్షుణ్ణంగా విచారించుకోండి. ఈ పత్రికకు ఏ విధమైన సంబంధంలేదు.

Online A/C : CHRISTAVANAADU, Current A/C : 13 96 111 00 00 00 52
Andhra Bank, Adarsha Nagar Branch, Visakhapatnam - 530 040
IFSC Code : ANDB0001396

**ఎందుకు?! :**

'క్రైస్తవనాడు'లో హైందవ పండితులు, ఇతరులు, సినిమావాళ్లుచెప్పేవి మరియు రాజకీయాలను గురించి ప్రచురించుటెందుకన్నది 'మనలో' అనేకుల సందేహం! బైబిలు దేవుని గ్రంథమంటూ బోధిస్తూ ఇతరులను, సినిమావాళ్లను చులకనజేసి మాట్లాడే ప్రబుద్ధులెందరో 'మనలో' ఉన్నారు. క్రైస్తవేతరుల మాటలు, చేతలే అంతలా ఆలోచింపజేస్తుంటే.. జీవంగల దేవుని మాటలు మరెంతలా ఆలోచింపజేయాలి! 'మనలో' ఎందరి మాటలు, చేతలు లోకాన్ని ఆలోచింపజేసి ప్రభావితం చేయగలుగుతున్నాయోనన్నది తెలిపేందుకే 'క్రైస్తవనాడు'లో అవి ప్రచురిస్తున్నాం. ఇక రాజకీయాలను గురించి... ఆ యా కాలాల్లో జరిగిన సమకాలీన రాజకీయాలు. సంగతులను అనేకం బైబిల్లో దేవుడు వ్రాయించారు. 'నర'లోక సంగతులనే అవగాహన చేసుకోలేనివారు 'పర'లోక సంగతులను ఎలా గ్రహించగలరు? అందుకే 'నర'లోక రాజకీయ సంగతులు 'క్రైస్తవనాడు'లో చోటుచేసుకుంటున్నాయి. తొలి నుంచీ 'క్రైస్తవనాడు'ది అదే ఒరవడి. అందుకు బైబిలే మాకు మాదిరి. అందుకే 'క్రైస్తవనాడు'కు అంత ఘనత! అందుకు 'దేవునికి స్తోత్రము'.

**TELANGANA :** CHRISTAVANAADU
C/o A.Prem Kumar, 1-5-89/6,
CSI Mission Compound,
Sadasivpet, Medak Dist - 502 291
Call : 8885362270

**ANDHRA PRADESH :** CHRISTAVANAADU, 18-441/5
Laxmi Swathi Residency, 204, Santha Palem, China Gadili,
Old dairy farm (Po), Visakhapatnam - 530 040.
A.P., INDIA . Call : 9346960601 / 9490266640

4 క్రైస్తవనాడు ఆధ్యాత్మిక, సామాజిక వార్తా పక్షపత్రిక 1-15 ఆగస్టు 2015

# Shaping History Through Prayer and fasting

These are the thoughts of God.... Through His servant ***Derrick Prince***



Bishop M.A.Paul

If we turn to the history records of the Old Testament we find a number of occasions where collective Fasting and Prayer brought forth dramatic changes.

1. Jeshovashapath conquered with out fighting.
2. Ezra (the Scribe) obtains safe conduct by God's power.
3. Esther transforms disaster into a great triumph.
4. Nineveh spreads from the judgment.

The same principles apply even today. Prayer and fasting prepares for God's latter rain. The pattern of Daniel's intercession is an illumintry example of this is found in the intercessory ministry of Daniel. (Daniel 9: 3-3)

Daniels renewed deter mination was wonderfully expressed in his own works.

"I set my face unto the Lord" to seek by prayer and supplications with fasting..............

His actual prayer was recorded in verse 5-7.

His cry was "we have sinned and committed iniquity, oh Lord, righteousness belongth unto thee, unto us confession. Thus Daniel's prayer made a great impact on Nebuchazer by his own involvement. This is expressed in 2 Chronicles 7: 14

On the day of Pentecost when the Holy Spirit was poured up.... This verse of Joel was quoted by peter- Acts 2: 16-17

Between the passage in Joel and that in Acts, there is one significant difference where Joel said ..... "It shall come to pass afterward" "Peter said, "It shall come to pass in the last days"

The day of Pentecost -marked the beginning of the period-defined in the scriptures, "as last days" It is still continues ... until the present age closer.

In this connection, it is very important also to note that out pouring of the Holy Spirit predicted by Joel was to be divided into 2 main phases - "THE FORMER RAIN" AND "THE LATTER RAIN" this is stated in Joel 2:23 God will cause to come down for you the rain, the former rain and the latter rain in the first month.

Now if we turn back to Joel 2:28 and it shall come to pass afterward that I will pour out my Spirit upon all flesh. When Peter said - "In the last days" Joel said "afterwards" in order to understand the total message of Joel - Joel 1: 14 sanctify ye a fast, call a solemn assembly, gather the elders, and all the inhabitants of the land into the house of the Lord your God and cry unto the Lord. To solemnly here mean "to set apart" God's call to a fasting is absolutely necessary.

Joel 2: 12 ... Therefore also now saith the Lord, turn ye even to me with all your heart, with fasting and with weeping.

Joel 2:15 .. The call to fasting comes the third time "Blow the trumpet in Zion, sanctify a fast call a solemn assembly.

The passage continues........... Joel 2:16-17

Gather the people sanctify the congregation, assemble the elders, gather the children and those that suck the breasts, let the Priest. The minister of the Lord weeps between the porch and alter.

Three times in these verse of Joel, God called His people to fasting- than there follows the promise "Afterward I will pour out my Spirit upon all flesh" Verse-28

In this respect our position to day is closely parallel to that of Daniel at the begning of the reign of King Darius. He saw Gods hands moving in the political situation. He saw from the scriptures that Gods time had come for the restoration of His people.

Only in this was God's promise being brought to them............... fulfillment.

The eternal purpose of God in Daniels day was restoration. God was moving to bring His people back into the inheritance that they had lost through disobedience. The same is true today. The out pouring of the Holy Spirit is God's appointed means God restoration. God declared this - Joel 2:25 I will restore to you the years that the Locust hath eaten.

Three and a half centuries ago the Church experienced reformation. Today God is no longer concerned with reformation, His purpose is a total restoration.

The former rain - brought in to bring a Church that satisfied the divine standards of purity, power and order. The latter rain will restore the church to the same standards. Than and only will the Church be able to fulfill its destiny in the world.

This is the end towards which God is now working.

## విశాఖ క్రైస్తవ సంఘానికో ప్రత్యేక విజ్ఞప్తి

మన దేశ క్షేమాభివృద్ధి కొరకు ప్రతి ఆదివారం ఆరాధనల్లో రెండు ప్రత్యేకమైన ప్రార్థనా విన్నపములు గుర్తుచేసుకోగలరు

1) మన దేశమంతా దేవుని గూర్చిన జ్ఞానములోనికి రావాలని
2) ప్రభువు ఇచ్చిన ఆజ్ఞ – మీరు సర్వలోకమునకు వెళ్లి సర్వ సృష్టికి సువార్త ప్రకటించబడాలని
3) భారతదేశ ఐకమత్యం కొరకు ప్రార్థన చేయండి – బిషప్ ఎం.ఎ.పాల్



## బైబిల్ గురించి కొంత..!


- ➡ బైబిల్ అను మాట 'బిబ్లాస్' అను గ్రీకు పదం నుండి వచ్చినది.
- ➡ బైబిల్ గ్రంథాన్ని సుమారు '1600 సంవత్సరములు' వ్రాసి, సమకూర్చారు.
- ➡ బైబిల్ ను సుమారు '40 మంది గ్రంథకర్తలు' వ్రాసినట్లు అంచనా.
- ➡ బైబిల్‌ను హెబ్రి, అరామిక్, గ్రీకు అను భాషలలో వ్రాసిరి.
- ➡ బైబిల్‌ను పాత నిబంధన మరియు క్రొత్త నిబంధనలుగా విభజింపబడింది.
- ➡ బైబిల్ గ్రంథం వ్రాసినవారు పరిశుద్ధాత్మ ప్రేరేపింపబడి వ్రాసిరి.
- ➡ పాత, క్రొత్త నిబంధనలు మొత్తము కలిపి 66 పుస్తకములు; 1,189 అధ్యాయములు; 31,173 వచనములు; 7,74,646 మాటలు; 35,76,480 అక్షరాలు కలవు.
- ➡ బైబిల్ మొత్తాన్ని అర్థమయ్యే విధముగా గట్టిగా చదివితే "70 గంటల 40 నిమిషాల్లో" పూర్తి చేయవచ్చున్నది ఓ అంచనా!
- ➡ బైబిల్‌ను దేవుడు చెప్పగా వ్రాసినవారిలో సైనికులు, గొర్రెల కాపరులు, వైద్యులు, వ్యవసాయదారులు, చేపలు పట్టుకొనువారు, పశువుల కాపరులు, రాజులు, సామాన్యులు ఉండిరి.



➡ యేసుకు 'పరలోకం' యొక్క ప్రాముఖ్యత 'నరకం' యొక్క ఉగ్రత్త తెలుసు కాబట్టే పరలోకం గూర్చి 24 సార్లు నరకం గూర్చి 56 సార్లు సువార్తలలో మాట్లాడిరి.

- ➡ బైబిల్ గ్రంథ మందు బహుగా వ్రాయబడిన పేర్లు దావీదు (1118 సార్లు), మోషే (740 సార్లు), అహరోను (339 సార్లు), అబ్రహాము (306 సార్లు), సొలొమోను (295 సార్లు).
- ➡ బైబిల్ గ్రంథమందు బహుగా వ్రాయబడిన స్త్రీ పేర్లు శారా (57 సార్లు), రాహేలు 47 సార్లు) లేయా (37 సార్లు), రిబ్కా )31 సార్లు), యెజెబెలు (23 సార్లు).
- ➡ బైబిల్ గ్రంథమందు పెద్ద అధ్యాయము కీర్తనలు 119, చిన్న అధ్యాయం కీర్తనలు 117, మధ్య అధ్యాయం కీర్తనలు 118. (దీనికి ముందు 594 అధ్యాయాలు, తరువాత 594 అధ్యాయాలు కలవు). విచిత్రమేమిటంటే ఈ అధ్యాయములను కలిపితే అనగా 594+593 = 1188 వస్తుంది. బైబిల్ గ్రంథమందు మధ్య వచనం కీర్తనలు 118:8 - ఈవచనం మనిషిపట్ల దేవునికి ఉన్న చిత్తాన్ని తెలియజేస్తుంది. **"మనుష్యులను నమ్ముకొనుట కంటే యెహోవాను ఆశ్రయించుట మేలు"**
- ➡ బైబిల్ గ్రంథమందు పెద్ద పుస్తకం 'కీర్తనలు'. చిన్న పుస్తకం '3 యోహాను పత్రిక'.
- ➡ పాత నిబంధనలో ధర్మశాస్త్రము - 5 పుస్తకములు (ఆదికాండము - ద్వితీయోపదేశకాండము) ఇశ్రాయేలు చరిత్ర - 12 పుస్తకాలు (యెహోషువ - ఎస్తేరు). పద్యము - 5 పుస్తకములు (యోబు - పరమగీతములు), ప్రవక్తల గ్రంథాలు - 17 పుస్తకములు (యెషయా - మలాకీ)

  క్రొత్త నిబంధనలో సువార్తలు - 4 పుస్తకములు (మత్తయి - యోహాను), సంఘచరిత్ర - 1 పుస్తకం (అపోస్తలుల కార్యములు), పత్రికలు - 21 పుస్తకములు (రోమా - యూదా), ప్రవచన గ్రంథము - 1 పుస్తకము (ప్రకటన గ్రంథము)
- ➡ పాతనిబంధన గ్రంథమందు ఎక్కువ భాగం 'హెబ్రి' భాషలో వ్రాయబడెను. దానిలో దానియేలు గ్రంథము (దానియేలు 2:4, 7:28), ఎజ్రా గ్రంథము (ఎజ్రా 4:7, 6:18 మరియు 7:12-26) అరామిక్ భాషలో వ్రాయబడింది.
- ➡ కొత్రనిబంధన మొత్తం గ్రీకు భాషలో వ్రాయబడింది.




సేకరణ : బ్రదర్. వై. వెంకటరెడ్డి (ప్రీచర్)
చర్చ్ ఆఫ్ క్రైస్ట్, పొందూరు, శ్రీకాకుళం జిల్లా

5 **క్రైస్తవనాడు** 1-15 ఆగస్టు 2015
ఆధ్యాత్మిక, సామాజిక వార్తా పక్షపత్రిక

# అజాగ్రత్త

- డా.జాయ్ చెరియన్
'యునైటెడ్ పీపుల్స్ ఫెలోషిప్', రాం నగర్, (హైద్రాబాద్)



'హృదయ పరీక్ష' అనే శీర్షిక ఆరంభించుటకు కారణము నాకు కలిగిన ఒక దర్శనమే. దర్శనములో నేను జిడ్డుగా ఉన్న ఒక బాటిల్‌ను డిటర్జెంట్ వేసి బ్రష్‌తో రుద్ది నీటితో కడుగగానే దానిలోనున్న మురికి, జిడ్డు తొలగిపోయి బాటిల్ తళ తళ మని మెరిసిపోతుంది. ఈ దర్శనము ద్వారా పరిశుద్ధాత్ముడు ఏమి నేర్పించాడంటే హృదయములో దాగియున్న పాపములను దేవుని వాక్యమనే డిటర్జెంట్‌తో యేసురక్తమనే నీటితో కడుగుకొంటే మన హృదయములు పరిశుద్ధముగా మారిపోతాయి. అప్పుడు మన ప్రార్థనలకు వెంట, వెంటనే జవాబులు వస్తాయి.

హృదయములో దాగియుండే మరియొక పాపము అజాగ్రత్త అంటే అశ్రద్ధతో కూడిన ఒకలాంటి నిర్లక్ష్య స్వభావము. చాలా మంది ఈ అజాగ్రత్త, నిర్లక్ష్యముతో దేవుని ఆశీర్వాదములు కోల్పోతారు. పరిశుద్ధ గ్రంథములో వాక్యము పలుమార్లు జాగ్రత్త! జాగ్రత్త!! అంటూ విశ్వాసులను హెచ్చరిస్తుంది. అజాగ్రత్త అనే స్వభావము నీలో ఉంటే తొలగించుకోవాలి.

**"యెహోవా కార్యమును అశ్రద్ధగా చేయువాడు శాపగ్రస్తుడగును గాక."** యిర్మీయా 48:10

దేవుని కార్యములు అశ్రద్ధగా చేయువాడు శాపగ్రస్తుడని వాక్యము బోధిస్తుంది. దైవకార్యములు నీ కప్పగింపబడితే అది నీ ధన్యతగా భావించి ఎంతో శ్రద్ధతో, ఆసక్తితో చేయాలి. కొందరు దేవుడనుగ్రహించిన బాధ్యతలు త్రోసిపుచ్చి నిర్లక్ష్యముగా ప్రవర్తిస్తారు. దేవుడిచ్చిన వరములను అలక్ష్యము చేస్తారు. శాపగ్రస్తులయిపోతారు.

"నీవు దేవుని మందిరమునకు పోవునప్పుడు నీ ప్రవర్తన జాగ్రత్తగా చూచుకొనుము." - ప్రసంగి 5:1

కొందరు మందిరమునకు వచ్చి అటు ఇటు చూస్తుంటారు. వాక్యముపై శ్రద్ధ నిలుపరు. ఏవేవో కార్యములు ఆలోచిస్తు పరధ్యానముగా ఉంటారు. కొందరయితే మందిరములోనే పాపము చేయుటకు తెగిస్తారు. వీటి వలన దేవుని దీవెనలు పొందరు గాని శిక్షకు పాత్రులవుతారు. మందిరములో నీ ప్రవర్తన సరిగా ఉండాలి. ఆత్మతో సత్యముతో దేవుని ఆరాధించాలి. దైవసేవకులు వాక్యమందిస్తుంటే దేవుడు నాతో ఏమి మాట్లాడుతాడోనని ఆసక్తితో వాక్యమును ప్రార్థనాపూర్వకముగా వినాలి. దేవుని వాక్యము హృదయములో పదిలపరచుకోవాలి. మరియ దేవుడు చెప్పిన యే మాటయైనను నిరర్థకము కాదని నమ్మి వాటిని హృదయములో భద్రము చేసికొని లోకరక్షకునికి తల్లిగా మారింది; స్త్రీలలో ఆశీర్వదింపబడింది; ఆమె గర్భఫలము దీవింపబడింది; ధన్యురాలైంది; దేవుని వాక్యము శ్రద్ధగా విని వాక్యానుసారముగా జీవితము సరిచేసుకొన్న వారిని దేవుడు తప్పక దీవిస్తాడు. దేవుని జాగ్రత్తగా వెదకువారు ఆయనను కనుగొంటారు. శ్రద్ధగల వారి ప్రాణము పుష్టిగా ఉంటుంది. శ్రద్ధగలవారు ఐశ్వర్యవంతులవుతారు.

దేవుడు నీకు ఆరోగ్యము, ఆయుష్షు, ఆనందము, ఆత్మాభిషేకము, ఐశ్వర్యము, అభివృద్ధి ఇచ్చినప్పుడు సకలాశీర్వాదములతో నింపినప్పుడు దీవింపబడిన నీవు ఇతరులకు దీవెనకరముగా ఉండాలి. కాని చాలా మంది ఆశీర్వాదములు చూసి మురిసిపోతూ ఆశీర్వదించిన దేవుడిని మరచిపోతారు. దేవుడు చేసిన ఉపకారములలో దేనిని మరువకుండ ఎల్లప్పుడు దేవుని స్తుతించాలి.

**"పేదరికమైనను ఐశ్వర్యమునైనను నాకు దయచేయకుము తగినంత ఆహారము నాకు అనుగ్రహింపుము. ఎక్కువైనయెడల నేను కడుపు నిండినవాడనై నిన్ను విసర్జించి -యెహోవా యెవడని అందునేమో."** - సామెతలు 30:8,9

అని భక్తుడంటున్నాడు. నా సామర్థ్యము గొప్పతనము వలననే నేను ఆశీర్వదింపబడ్డాను అని గర్విస్తే నశించిపోతావు జాగ్రత్త. **"జీవముగల దేవుని విడిచిపోవునట్టి విశ్వాసములేని దుష్టహృదయము మీలో ఎవనియందైనను ఒకవేళ ఉండునేమో అని జాగ్రత్తగా చూచుకొనుడి."** - హెబ్రీ 3:12 అంటూ పౌలు భక్తుడు హెచ్చరిస్తున్నాడు.

"మీరు ఏ విధమైన లోభమునకు ఎడమియ్యక జాగ్రత్తపడుడి;" - లూకా 12:15

ధనాశ, జీవపుడంబము నీలో చోటు చేసుకోకుండా జాగ్రత్తపడాలి. ధనము హెచ్చినను దానియందు లక్ష్యముంచక దేవునియందు లక్ష్యముంచాలి. కొద్దిపాపమని అజాగ్రత్తగా ఉంటే ఆ కొంచెమే నిన్ను ముంచుతుంది. చిన్న రంధ్రము అని నిర్లక్ష్యము చేస్తే పెద్ద ఓడ మునిగిపోతుంది. నోవాహు దేవుని ఆజ్ఞ మేరకు ఓడను తయారు చేస్తున్నప్పుడు దానిలోనికి నీరు ప్రవేశించకుండ లోపల బయట కీలు పూయుమని దేవుడు ఆదేశించాడు. నీ హృదయములో పాపము ప్రవేశించకుండ వాక్యము, ప్రార్థన యేసురక్తమనే కీలు పూయబడాలి.

నేను సేవ ఆరంభించిన తొలి దినములలో అజాగ్రత్త, అలక్ష్యము ద్వారా దేవుని ఆశీర్వాదములు ఎలా కోల్పోతామో ఒక సంఘటన ద్వారా దేవుడు నేర్పించాడు. నేను ఉద్యోగము చేస్తు సేవచేస్తున్నాను. ఎన్నో విరామం లేని పనులు, బ్యాంక్, ఇల్లు, మందిరము అన్ని పనులు ఒక్క దానిని చూసుకోవాలి. బ్యాంక్ నుండి రాగానే హడావుడిగా రేషన్ షాపుకు వెళ్లి 5 కిలోల పంచదార తీసుకొని ఏదో ఆలోచిస్తూ ఇంటికి వచ్చాను. ఇంటికి రాగానే చూస్తే సంచి తేలికగా అనిపించింది. పంచదార తక్కువగా ఉంది ఏమయిందని చూస్తే సంచి అడుగున చిల్లుంది. ఆ చిల్లు ద్వారా పంచదారంతా దారి పొడుగున పడిపోయింది. నా ధ్యాసంతా యింటి పనులు, మందిరపు పనులు మీద ఉంది. అప్పుడు ప్రభువు నాతో ఏ పనైనా అజాగ్రత్తగా చేస్తే నీకు తెలియకుండానే దేవుడనుగ్రహించే ఆశీర్వాదములు కోల్పోతావని మాట్లాడాడు.

**"తాను నిలుచుచున్నానని తలంచుకొనువాడు పడకుండునట్లు జాగ్రత్తగా చూచుకొనవలెను."** - 1 కొరింథీ. 10:12)

విశ్వాస జీవితములో పడిపోకుండా ఎల్లప్పుడు జాగ్రత్తగా ఉండాలి. అజాగ్రత్తగా ఉంటే సాతానుడు నిన్ను భ్రష్టత్వములోకి నెట్టివేస్తాడు. అపవాది ఎవరిని మ్రింగుదువా అని గర్జించు సింహమువలె తిరుగుతున్నాడు. అందుకే ఎప్పుడూ మెలకువ కలిగి ప్రార్థించాలి.

**"మీ హృదయములు ఒకవేళ తిండివలనను మత్తువలనను ఐహిక విచారముల వలనను మందముగా ఉన్నందున ఆ దినము అకస్మాత్తుగా మీ మీదికి ఉరివచ్చినట్టు రాకుండ మీ విషయమై మీరు జాగ్రత్తగా ఉండుడి."** - లూకా 21:34

**"నిత్యము భయముకలిగి ప్రవర్తించువాడు ధన్యుడు హృదయమును కఠినపరచుకొనువాడు కీడులో పడును."**
- సామెతలు 28:14

చాలామందిలో నిర్లక్ష్యస్వభావముంటుంది. నాకేంటి, వారు చెప్పితే నేనెందుకు వినాలి? నాకు అన్నీ తెలుసు. నా యిష్టానుసారముగా నేను ప్రవర్తిస్తాను అంటూ హృదయమును కఠినపరచుకుంటారు. అట్టివారు కీడులో పడతారు. నీ భక్తి జీవితము గూర్చి అలక్ష్యముగా ఉండకు. శక్తిగల దేవుని వాక్యమును మిక్కిలి సాత్వికముతో అంగీకరించి మన ప్రవర్తన సరిచేసుకోవాలి. తాను నిలుచున్నానని భక్తి గర్వముతో ఉన్నవారు హఠాత్తుగా పడిపోతారు. అందుకే నిత్యము దైవభయము కలిగి జీవించాలి.

**"నిన్నుగూర్చియు నీ బోధనుగూర్చియు జాగ్రత్త కలిగియుండుము."** - 1 తిమోతి 4:16

అనేకమంది బోధిస్తారు కాని ఆచరించరు. అట్టివారు కఠినమైన తీర్పు పొందుతారు. నీ నోటి మాటలను గూర్చి జాగ్రత్తగా ఉండాలి. జ్ఞానము కలిగి నోరు తెరవాలి. కృపగల ఉపదేశమును బోధించాలి. మీ సంభాషణ ఉప్పువేసినట్లు రుచిగలదిగ కృపాసహితముగా ఉండాలి. మాట నోటికి రాకమునుపు ఆలోచించాలి. ఆలోచించకుండా మాట్లాడే విస్తారమైన మాటలలో దోషముంటుంది. కనుక నీ నోటి మాటలు జాగ్రత్త. కొందరు అనాలోచితముగా మాట్లాడి చిక్కుల్లో చిక్కుకుంటారు. నోటి మాట చేత చిక్కు పడకూడదని వాక్యము బోధిస్తుంది. కొందరు ష్యూరిటీ సంతకాలు పెట్టి చిక్కుల్లో చిక్కుకుంటారు. ష్యూరిటీ ఉండకూడదని వాక్యములో ఉంది. జీవ మరణములు నాలుక వశము. కాబట్టి నీవు జాగ్రత్తగా ఆలోచించి అవసరమైనంత వరకే మాట్లాడాలి. నీ మాటలే తలంపులుగా, క్రియలుగా రూపుదిద్దుకుంటాయి. కావున దేవునికి విరుద్ధమైన ప్రతి పాపపు ఆలోచనను చెరపట్టి లోపరచుకోవాలి. మిమ్మును మోసపరచకుండ జాగ్రత్తపడాలి.

**"మోసకరమైన నిరర్థక తత్వ జ్ఞానముచేత మిమ్మును చెరపట్టుకొని పోవువాడెవడైన ఉండునేమో అని జాగ్రత్తగా ఉండుడి."** - కొలస్సీ 2:8

**"కుక్కల విషయమై జాగ్రత్తగా ఉండుడి, దుష్టులైన పని వారి విషయమై జాగ్రత్తగా ఉండుడి, ఈ ఛేదన నాచరించువారి విషయమై జాగ్రత్తగా ఉండుడి."** - ఫిలిప్పీ 3:2

కుక్కల విషయమై జాగ్రత్తగా ఉండాలని పౌలు భక్తుడు వ్రాస్తున్నాడు. కుక్కలంటే వీధిలో తిరిగే కుక్కలు అనే కాకుండ కుక్కలాంటి స్వభావము గల మనుష్యుల విషయమై జాగ్రత్తగా ఉండాలి. సంఘములలో అలాంటివారివలన కీడు కలుగుతుందని హెచ్చరిస్తున్నాడు. దుష్టులైన పనివారి విషయమై జాగ్రత్తగా ఉండమంటున్నాడు. సేవలో సహకరిస్తున్నామంటూ మోసముతో నిండినవారు, దొంగబుద్ధి కలిగినవారు సంఘమును చెరిపే చీడపురుగులుంటారు.

యేసు ప్రభువు శిష్యులకు బోధిస్తూ -

**"అబద్ధ ప్రవక్తలను గూర్చి జాగ్రత్తపడుడి."** (మత్తయి 7:15), **"మనుష్యులను గూర్చి జాగ్రత్తపడుడి."** (మత్తయి 10:17),

**"పులిసిన పిండిని గూర్చి జాగ్రత్తపడుడి."** (మత్తయి 16:6) అంటూ హెచ్చరించాడు. పులిసిన పిండి కొంచెమైనా ముద్దంతా పులియజేస్తుంది. నీలో కొద్ది పాపమున్నా నీ ఆత్మీయ జీవితము నశిస్తుంది. కొంచెమే నిన్ను ముంచివేస్తుంది జాగ్రత్త! కొందరు మనుష్యులను గ్రుడ్డిగా నమ్మి మోసపోతారు. అందుకే మనుష్యులను గూర్చి జాగ్రత్తపడుడి అని బోధిస్తున్నాడు. అందరిని అన్నిటిని వివేచించి గ్రహించగలిగే వివేచన వరము దేవుని అడిగి పొందాలి. విశ్వాసులు ఎంత వాక్యము విన్నా అబద్ధ ప్రవక్తల ఉచ్చులో చిక్కుకొని కుటుంబములు పాడు చేసుకుంటారు. అబద్ధపు ప్రవక్తలు మేక చర్మము కప్పుకున్న తోడేళ్ల వంటివారు. దేవుడు సెలవిచ్చాడని అబద్ధపు మాటలు చెప్పి నిన్ను మోసపుచ్చుతారు. అందుకే జాగ్రత్తగా ఉండుమని యేసు ప్రభువే హెచ్చరిస్తున్నాడు.

నీలో ఉన్న దేవుని కృపావరమును అలక్ష్యము చేయవద్దని పౌలు భక్తుడు తిమోతికి వ్రాస్తున్నాడు. దేవుడు నిన్ను తన సేవలో వాడుకొనడానికి నీకు వరములు, తలాంతులు సామర్థ్యము అనుగ్రహిస్తే వాటిని దేవుని కొరకు వాడాలి గాని నిర్లక్ష్యముతో వాటిని కప్పిపెట్టి సోమరిగా ఉంటే అవి నీ యొద్దనుండి తీసివేసి వేరొకరికి ఇస్తాడు జాగ్రత్త! తలాంతుల గూర్చి యేసుప్రభువు చెప్పిన ఉపమానములో యజమానుడు దేశాంతరము వెళుతూ దాసులకు తలాంతులను వారిలో ఉన్న సామర్థ్యమును బట్టి పంచి ఇస్తాడు. ఒకనికి ఐదు తలాంతులు, ఒకనికి రెండు తలాంతులు, ఒకనికి ఒక తలాంతులు ఇచ్చి వెళ్తాడు ఐదు పొందినవాడు కష్టపడి ఐదును పది తలాంతులుగా చేస్తాడు. రెండు తలాంతులు పొందినవాడు నాలుగు తలాంతులు చేస్తాడు. వారు యజమానుడు వచ్చినప్పుడు ప్రశంసింపబడ్డారు. ఒక్క తలాంతు పొందిన పొందినవాడు సోమరియై దానిని భూమిలో పాతిపెట్టాడు. యజమానుడు తిరిగి వచ్చినప్పుడు ఆ దాసుని చూచి "సోమరివైన చెడ్డ దాసుడా, నేను విత్తనిచోట కోయువాడను చల్లని చోట పంట కూర్చువాడనని నీవు ఎరుగుదువా? అట్లయితే నా సొమ్ము సాహుకారులయొద్ద ఉంచవలసి యుండెను; నేను వచ్చి వడ్డీతో కూడ నా సొమ్ము తీసుకొనియుందును అని చెప్పి - ఆ తలాంతును వాని యొద్దనుంచి తీసివేసి, పది తలాంతులు గలవానికియ్యుడి. కలిగిన ప్రతివానికి ఇయ్యబడును. అతనికి సమృద్ధి కలుగును; లేనివాని యొద్దనుండి వానికి కలిగినదియు తీసివేయబడును. మరియు పనికిమాలిన ఆ దాసుని వెలుపటి చీకటిలోనికి త్రోసివేయుడి; అక్కడ ఏడ్పును పండ్లు కొరుకుటయు ఉండుననెను." (మత్తయి 25:26-30).

నీలో దైవభయముండాలి. దేవుని కార్యము అలక్ష్యము చేస్తే శాపగ్రస్తుడవౌతావు. దేవుడు నీకిచ్చిన తలాంతులు, వరములు, సామర్థ్యము దేవునికొరకు వాడాలి. ప్రార్థన చేయడము, రోగుల కొరకు ప్రార్థించుడము, దు:ఖములో ఉన్నవారిని ఆదరించడము పాటలు పాడడము వాక్యము బోధించడము మందిరము పనులలో కలిసి పరలోకరాజ్యము కట్టాలి.

అజాగ్రత్త వలన అనేక ప్రమాదములు జరుగుతాయి. ముఖ్యముగా స్త్రీలు జాగ్రత్తగా ఉండాలి. కొందరు స్త్రీలు గ్యాస్ ఆన్ చేసి నిద్రపోతారు. గ్యాస్ లీక్ అయి ఇల్లు తగులబడిపోయే ప్రమాదముంది. కొందరు పసిబిడ్డలను నిర్లక్ష్యముగా వదిలి ఎక్కడికో వెళతారు. ఒకసారి వార్త పత్రికలో చదివాను చిన్న బిడ్డను ఉయ్యాలలో వదిలి తల్లి ఏదో పనికి వెళ్లింది. వీధిలోని పిచ్చికుక్క వచ్చి ఆ బిడ్డను ఒళ్లంతా కరిచినందున ఆ బిడ్డ ప్రాణము పోయింది. మరియొక సహోదరి డ్యూటీ నుండి అలసిపోయి వచ్చి వాటర్ హీటర్ ఆన్‌చేసి నిద్రపోయింది. చిన్న బిడ్డ నిద్ర నుండి లేచి ఆ బకెట్‌లో చేయిపెట్టి షాక్ తగిలి చనిపోయింది. ఒక యౌవనస్థురాలు కాలేజి నుండి అలసిపోయి వచ్చి టి.వి.చూస్తూ సోఫాలో పడుకుని నిద్రలోకి జారుకుంది. తలుపు తెరిచే ఉంది. అది గమనించి ఎవడో దుష్టుడు ఆ యౌవన బిడ్డపై అత్యాచారము చేసి గొంతునులిమి చంపాడు. ఒక హాస్పిటల్‌లో పదిరోజుల బాలింత దగ్గుతూ షెల్ఫ్‌లో ఉన్న ఫినాయిల్‌నే కాఫ్ సిరప్ అనుకొని ఫినాయిల్ బాటిల్ తీసుకొని తాగిందట. ఎందుకంటే చీకట్లో ఆమెకు సరిగ్గా కనిపించలేదు. చెప్పుకుంటూ పోతే ఇలాంటి సంఘటనలెన్నో. అందుకే నా తల్లియైన రేచేల్ మాథ్యూస్‌గారు స్త్రీలలో ఏ మాత్రము నిర్లక్ష్య స్వభావముండకూడదని హెచ్చరించేది. స్త్రీలకు తల చుట్టూ కళ్ళు, ముందు, వెనక చేతులుండాలనేది. ఒక ద్వారము గుండా వెళితే మరొక చేతితో తలుపు మూయాలి అని హెచ్చరిస్తుండేది. అజాగ్రత్త వలన ప్రమాదం, కీడు వాటిల్లుతుంది. దేవుడు నీకనుగ్రహించిన వరములన్నిటిని కాపాడుకోవాలని చెప్పేది.

నీ ఆరోగ్య విషయమై అజాగ్రత్తగా ఉండకూడదు. దేహము దేవుని ఆలయము పరిశుద్ధాత్మకు నిలయము. ముందు నిర్లక్ష్యముగా ఉండి రోగాలు సోకినప్పుడు ఆరోగ్యము విలువ తెలుసుకుంటారు. ఆరోగ్యమే మహాభాగ్యమని పెద్దలంటారు. అందుకే ఆరోగ్యమున్నప్పుడు ఆహార నియమములపై శ్రద్ధ వహించి (8వ, పేజీ తరువాయి..) దీర్ఘకాల వ్యాధులకు లోనవ్వకుండ జాగ్రత్తపడాలి. కొందరు అజాగ్రత్తగా డబ్బు ఖర్చుచేసి అప్పుల మీద అప్పులు చేస్తుంటారు. 7లో



**బైబిలుపై అనేకులకున్న సందేహాలను, ప్రశ్నలను పటాపంచలుగావించే.....దుర్బోధకులకు చెక్ పెట్టే....?! అనేక మర్మగర్భ వాక్య సారాంశాలు సులువుగా నేర్పే...**

## 'దేవుని జ్ఞానము చెప్పినదేమనగా '

# దేవునికో భాష?

**బైబిలు నేర్చుకోండి.. నేర్పండి! దుర్బోధలు మానండి.. ఖండించండి!!**

లోకంలో క్రైస్తవులనబడుతున్న వారిలో బైబిలును మాత్రం చదివి గ్రహించువారు అత్యల్పంగానే కన్పడతారు. అందువల్లే సిద్ధాంతాలు పుట్టుకొచ్చాయి. ఎవడి బుర్రలోకి వచ్చింది వాడికే కరెక్టు. అలా బ్రతికేస్తుంటారు. దేవుని ఉద్దేశ్యమేంటో గ్రహించేవారే దేవుని ఇతరులకు చెప్పగలరు. దేవుని కార్యాలు చేయగలరు. అంతేగాని తమ బుర్రలోకి వచ్చిందే దేవుని ఉద్దేశ్యమనుకున్నవారు దౌర్భాగ్యులు. అట్టివారిలో విదేశీయులు, స్వదేశీయులూ ఉన్నారు. దేవుని ఉద్దేశ్యాన్ని లేఖనాల ప్రకారం గమనించని విదేశీయుల్లోనే ఈ దౌర్భాగ్యపు జాఢ్యం ఎక్కువ. వారిచ్చే 'డబ్బుతో' ఇక్కడ 'సేవలు' వెలగబెడ్తున్నవారికి ఆ జాఢ్యం బాగా వంటపడుతుంది. వారే వీరికి దైవాలు! వారు చెప్పింది తప్పని తెలిసినా అడిగే దమ్ము ఇక్కడ సేవలు చేస్తున్నామంటూ 'లోకంలో' దర్పం వెలిబుచ్చుతున్న వీరికి లేదు. అందుక్కారణం కేవలం 'డబ్బు' అనుట నిర్వివాదం. అలాగని చెప్పి వీరేమి చదువు లేనివారా లేక దైవాత్మ పొందడానికి అనర్హులా? అంటే కాదనే చెప్పొచ్చు. సేవలు వెలగబెడ్తున్న వారిలో అత్యధికులు విధ్యావంతులే. వారి విద్య డబ్బులిచ్చిన దౌర్భాగ్యపు బోధకుల్ని ప్రశ్నించలేదు.. తప్పని చెప్పలేదు. అందుకు అక్షరసాక్ష్యంగా డబ్బును ప్రేమించి పరిచర్య యొక్క ఔన్నత్యాన్ని గుర్తించక చెడిపోయినట్లు బైబిల్లో 'ఇస్కరియోతు యూదా'ను గురించి దేవుడు వ్రాయించారు. అలాగే విదేశీయుల ధనప్రవాహం ఇక్కడి వారిని లొంగదీసుకుంటూనే ఉంది. అందుకు తార్కాణంగా అనేక అసంబద్ధ విషయాలు.. తప్పుడు సిద్ధాంతాలు,రాతలు ఇక్కడ సాతాను తంత్రంతో బోధించబడుతూ రాజ్యమేలుతున్నాయనుట ఆలోచించు వారికి సుళువుగానే అవగతమౌతుంది. అలాంటి సిద్ధాంతాలు.. తద్వారా చెప్పబడుతున్న దుర్బోధలకు లేఖనానుసారంగా స్వస్తి చెబుతూనే ఉన్నాం. చదవండి... చదివి లేఖనాల్లో సరిచూడండి. బైబిలును ఎరిగితే ఏమొస్తుందన్న అమాయక అజ్ఞాన ఆలోచన వీడండి. బైబిలును ఎరిగిన వారే దేవునికిష్టులు. ఎందుకనగా బైబిలు ద్వారా తనను, తన కుమారుడైన యేసుక్రీస్తుని ఎరుగుతారన్నదే దేవుని ఉద్దేశ్యం. అట్టివారికే నిత్యజీవమని యేసే చెప్పారు. అందుకనుగుణంగానే దేవుని ప్రేమించువారికి అనగా పిలువబడి, వాక్యాన్ని ఎరుగుతున్న వారికి మేలుకలుగుటకై 'సమస్తము' 'సమకూడి' జరుగుతాయని దేవుడే పౌలు ద్వారా చెప్పించారు. అందుకు మా కుటుంబమూ ఓ నిదర్శనమని ఘంటాపథంగా చెప్పేందుకు దేవుడు మాకిచ్చిందే మీ చేతుల్లోనున్న 'క్రైస్తవనాడు' పేపరు. నేను కేవలం క్రీ.శ. 2004 నుంచి మాత్రమే బైబిలును చదువుట ప్రారంభించా. అది ముగియాలంటే నాకున్న ఈ చిన్న జీవితం సరిపోతుందనిపిస్తుంది. ఇది నిజం. బైబిల్‌ని అన్నిసార్లు చదివాను, ఇన్నిసార్లు చదివాను అని లెక్కలు చెప్పుట తగదు సుమా! చదువుట వలన ప్రయోజనం ఏముంది? అయినా తండ్రియైన దేవున్ని ఆయన కుమారుడైన యేసుక్రీస్తుని అన్నిసార్లు చదివేయగలమా? మనకు పుట్టిన బిడ్డల మనస్సులనే సంపూర్తిగా చదవగలుగుతున్నామా? అనేక సంవత్సరాలు కాపురము చేస్తున్న భార్యభర్తలే ఒకరిని గూర్చి ఒకరు ఎంతవరకు అవగాహన చేసుకుంటు న్నారు? ఆలోచించాలి! దేవుడు ఎవరెవరికి ఎంతెంత సమయం తనయందు ఇవ్వాలో ఎరిగినవారు. మన జీవితాల్లో కూడా అంత సమయాన్నే 'ఆయన సేవచేయుటకు' ఇస్తారు. ఇంకా ఎక్కువ సమయం ఇస్తే బాగున్ను, లేక ఇప్పుడు దేవుని అంగీకరించిన సమయాని కంటే ముందే ఆయన్ని అంగీకరించియుంటే ఇంకా ఎంతో బాగుండేదని ఆలోచించరాదు. అలా అన్పించుట తప్పు. దేవుడిచ్చిన సమయం చాలు. కాబట్టి నా శరీరమందు నేను చేయగల 'ఆయన పనికి' ఈ జీవితం చాలన్నది ఆయన నిర్ణయం. అది నాకు శిరోధార్యం. అంటే క్రీ.శ. 1998కి ముందే నేను క్రీస్తుమార్గానికి వస్తే ఇంకా బాగుండునన్న ఆలోచనే నాకు రాకూడదన్నమాట! మనం పిలువబడినప్పటినుంచి ఆయన పని చేయుటయందే అత్యాసక్తి కలిగుండాలి. పాఠకులైన మీ ఆలోచనలెలా ఉన్నాయి? ఓసారి సరిచూచుకోండి. దేవుడిచ్చిన సమయాన్ని సద్వినియోగం చేసుకోవాలి. 'లోకంలో' ఆధిక్యతల కోసం వెంపర్లాటలో పడినపాట్లకు మన బ్రతుకుల్లో బైబిలు ఎరుగని గతించిన కాలమే చాలునన్నది గమనార్హం. ఇప్పటి వరకు మీరు ఓ అవగాహన కొచ్చేందుకే ఇది వ్రాసాను. ఇక అంశంలో కెళ్దామా మరి!

### దేవునికో భాష?

ఒకరు హెబ్రీభాష, మరొకరు లాటిన్, వేరొకరు గ్రీకు ఇలా ఎవరికి తోచింది లేక వారికి బోధించబడిందాన్ని వారు అమాయకులైన విశ్వాసులపై రుద్దేస్తుంటారు. ఇష్టానుసారంగా పుస్తకాలు రాసి పడేస్తుంటారు. అందుకు సహకరించేందుకు విదేశీ, స్వదేశీ లేఖనాలెరుగని పిచ్చోళ్ళు ఉండనే ఉన్నారు. వారిచ్చిందాంట్లో కొంత వీరి వెర్రి పుస్తకాలకు, మిగతాదంతా వీరి విలాసాలకు. ఇదీ నేడు అనేకచోట్ల జరుగుతున్న... కన్పడుతున్న తంతు.

అసలు ఇంతకూ దేవునికి బాషంటూ ఉందా? ఉంటే మనకు అర్థమౌతుందా? దానికెన్ని అక్షరాలు? అవెలాఉంటాయి? ఇలా అనేక ప్రశ్నలను మేం అడుగుతున్నాం. ఎవరైనా లేఖనాలనుసారంగా బదులివ్వవచ్చు. దాన్నీ మేం ఏమాత్రం మార్చకుండా ప్రచురిస్తాం. అందుకు ఎట్టి రుసుము చెల్లించక్కర్లేదు. దేవునిగూర్చి లేఖనానుసారంగా వివరించు వారెవ్వరి దగ్గరా 'క్రైస్తవనాడు' ధనాన్ని ఆశించదు. రండి! మీ మీ వివరణలు పంపండి!! ప్రచురించుకొని అనేకులను మేల్కొలపండి!!!

**భూమియందంతట ఒక్క భాషయు ఒక్క పలుకును ఉండెను.**

భాషలన్నవి దేవుడు ఏర్పరచినవని బైబిలు సాక్ష్యమిస్తుంది. అందువల్లే ఫలానా భాష నేను కనిపెట్టానని ఎవరూ చెప్పలేకున్నారు. ప్రపంచ భాషలు మొదట ఎవరు కనిపెట్టారు? ఎలా ప్రాచుర్యం లోకొచ్చాయన్న దానికి సరైన సమాధానం ఎవరి దగ్గరా లేదు. అది చాలా ఆశ్చర్యకారణం. అవును, దేవుడు ఆశ్చర్యకరుడు. కాబట్టే ఆయన మన యెడల చేస్తున్నవన్నీ ఆశ్చర్యంగానే అన్పిస్తాయి.. కన్పిస్తాయి. భూమిని దేశాలుగా 'పెలెగు' అనువాని దినములలో విభాగింపబడినట్లు ఆదికాండములో చూడగలం. అంతకు మునుపు భూమిపై ఒకే భాష ఉండేదని దాన్నిబట్టి అందరూ మాట్లాడేవారని గ్రహిస్తున్నాం. ఆ భాషేంటో దేవుడు బయల్పరచలేదు. దేవుడు చెప్పనిదాన్ని తగుదునమ్మా అంటూ చెప్పేవాడు మూర్ఖుడు. ఆనాడు వారిని భూమియందంతటా దేవుడు చెదరగొట్టినప్పుడు వారికి భాషలను దేవుడే ఏర్పాటు చేశారని బైబిలును బట్టి గ్రహించగలం.

సంచలనం!

ఆర్టికల్ !

చదవండి! అనేకులతో పంచుకోండి!!
మరింత విస్తరించేట్లు మీ కుటుంబ ప్రార్థనల్లో గుర్తు చేసుకోవాలని కోరుతున్నాం.
- ఎడిటర్

**వారిలో ఒకని మాట ఒకనికి తెలియకుండ అక్కడ వారి 'భాషను' తారుమారుచేయుదము రండని అనుకొనెను.**

భాషలు ఏర్పరచకమునుపు ఒక భాష ఉండేదని పై వాక్య భావం. అది నాడున్నవారికి ఇవ్వబడింది. దాని ద్వారానే దేవుడు అప్పటి వారితో మాట్లాడేవారని స్పష్టంగా ఎరుగగలం. దాన్ని 'తారుమారు' చేసి అప్పటి జనాంగాన్ని భూమియందంతటా దేవుడే చెదరగొట్టారు. అది దేవుని సంకల్పం. ఆ సంకల్పానికి నెరవేర్పే ఆయా జనాంగాలకి ఆయా భాషల ఏర్పాటు.

దేవుని చిత్తప్రకారం జనులు భూమియందంతటా విస్తరించాలి. అందువల్లే విభజింపబడిన వారందరికి ఒక్కోభాషను దేవుడే ఇచ్చారు. భాషలను గూర్చి అట్టి సాక్ష్యము బైబిల్లో చూడగలుగుట మనకున్న భాగ్యము. భాషలను మనకోసం ఏర్పరచిన దేవునికి ఏ భాష ప్రీతిపాత్రమైనదో ఎక్కడైనా ఎప్పుడైనా ఎవరికైనా బైబిల్లో చెప్పినట్లు చదివారా?

బైబిల్లోగల దేవుని మాటలకు విపరీతార్ధాలు తీసే దౌర్భాగ్యులు అనేక రకాల వాదాలు చేస్తుంటారు. అట్టి వారందరూ వారు 'తమ వాదములయందు వ్యర్థులైరి' అన్న దేవుని మాటకు సాక్షులు. దౌర్భాగ్యులంటే 'భాగ్యమైన' వాక్యం లేనివారు. వాక్యం లేకుంటే మార్గం తప్పిపోతారు. దేవుని (వాక్యము) మార్గము అనుసరించక 'త్రోవ నుండి తొలగిపోయి సాతానును వెంబడించిన వారైరి' అన్న మరో దేవుని మాటను తమ బ్రతుకుల్లో తప్పక నెరవేర్చుకోగలరు. అట్టివారు సాతాను వల్ల తమ ఆధిక్యతను అప్పటికే చూపగలరేమోగాని రానురాను చెడిపోతారు. తమ సాక్ష్యలను, కుటుంబసాక్ష్యాలను పోగొట్టుకుంటారు. ఇప్పటికే ఎందరో అట్టి వారున్నారు. రాబోవు తరంలోనూ ఉంటారు. కాబట్టి ఏది 'దేవుని మాట' మరింకేది 'సాతాను బాట' అన్నది అతి జాగ్రత్తగా చూచుకోవాలి. 'సత్యవాక్యమును సరిగా విభజించి' చదవాలన్నది దేవుని ఉద్దేశం. అది గమనించండి. దేవుని వాక్యాన్ని ఎవరైనా బోధించొచ్చు. కాని ఆ బోధకు వ్యతిరేకంగా బైబిల్లో మరే వచనము ఉండరాదన్నది గమనార్హం. కొన్ని వ్యతిరేకంగా ఉన్నట్లు అన్పిస్తాయోగాని వ్యతిరేకం కావని భావించండి. సందేహమున్నా, ప్రశ్నలున్నా అడిగి తెల్సుకొనేందుకు సంకోచించకండి. యేసే ప్రశ్నలు వేస్తున్నట్లు వ్రాయబడింది. ప్రశ్నించని వానికి జవాబు తెలియదు. జవాబు తెలియని వారు ఇంకొకరికి తెలుపలేరు. దేవున్ని ఎంతగా ఎరిగితే మన బ్రతుకులు అంతగా వెలుగుతాయన్నది నిజం. ఆ వెలుగే మనకో గుర్తింపునిస్తుంది. అందుకు తగిన సమస్తాన్ని సమకూర్చే దేవున్నే మనం కలిగియున్నాం. దేవుడు పౌలుతో 'హెబ్రీభాషలో' మాట్లాడారు. అందువల్ల దేవునిది హెబ్రీ భాషంటారు మరికొందరు. అది అవగాహనా రాహిత్యమే. పౌలు హెబ్రీయుడనని చెప్పుకున్నట్లు బైబిల్లో చూడగలం. కాబట్టే దేవుడు ఆయనతో 'హెబ్రీ'లో మాట్లాడారు. దేవుడేకాదుగాని మనమైనా సరే అంతేకదా! మళయాళీలతో తెలుగు మాట్లాడతామా? తెలుగు వారితో తమిళులు వారి భాషలో మాట్లాడతారా? అలా మాట్లాడితే ఒకరి పలుకు ఒకరికి అర్థమౌతుందా? అర్థంకాదు. మనం ఇతర రాష్ట్రాల, దేశాలవారితోను మాట్లాడేటప్పుడు మనం నేర్చుకున్న భాషలను బట్టి ఇరువురుకి అర్థమయ్యేట్లున్న భాషనే పలుకుతాం. అమెరికా వాళ్లతో హిందీ మాట్లాడితే ఏం ప్రయోజనం? కంఠశోష తప్ప! అత్యధికులు రకరకాల భాషలు నేర్చుకొంటూ మాట్లాడుతున్న దినాల్లో మనముండుట మనకెంతో మేలు. బైబిల్లో విషయాలను గూర్చి జరిగే ఎటువంటి వాదాలైనా మనకు మేలు చేయాలేగాని కీడు చేయరాదన్నది గమనార్హం.

భవిష్యత్తు ఎరిగిన దేవుడు ప్రపంచంలో 'లిపి' గల భాషల్లో అత్యధిక శాతం తన గ్రంథాన్ని తర్జుమా చేయించారు. అందుకెన్నో కష్టనష్టాలను ఎందరో ఎదుర్కొన్నారు. ఆ భాషలో గల గ్రంథాన్ని తోసిరాజని మొదట్లో వ్రాయబడిన భాషల్లో రాతలే చదవాలన్న వారు దేవుని ఇష్టాన్ని వ్యతిరేకించినట్లే. అట్టివారు తర్జుమాకై అనేక కష్టనష్టాలనోర్చి దేవుని సంకల్పాన్ని నెరవేర్చిన తర్జుమాదారులను, తద్వారా దేవుని ఇష్టాన్ని తృణీకరించినట్లే సుమా!

దేవుని వాక్యము సుళువుగా గ్రహించాలంటే దేవుని ఆత్మ కలిగుండాలి. అడిగిన వారందరికి ఆయాత్మను అనుగ్రహిస్తానన్నది దేవుని వాగ్దానం. ఆ వాగ్దానాన్ని పొంది జీవితాల్లో అనుభవించాలి. దైవాత్మ హృదయాల్లో నిండుతుండాలంటే మొదట హృదయంలో వాక్యానికి చోటివ్వాలి. హృదయంలో కొంతైనా ఖాళీ ఉండాలి. పనికిమాలిన బోధలు నిండి ఉంటే హృదయంలో వాక్యానికిక చోటెక్కడ? ఆలోచించాలి! నిండిపోయిన డివిడిలో మరోటి పట్టదు. కనీసం రీరైడబుల్ డివిడీలానో లేక ఫార్మాట్ చేయగల 'చిప్' లానో మన హృదయాలుండాలి. అప్పుడే తప్పుడు బోధలు తుడిచివేయొచ్చు. వాక్యానుసార బోధలు నింపుకోవచ్చు.

ఇప్పటివరకు ఇలా బోధించేసాం! ఇంకేం మారుస్తాం? మార్చితే పరువుపోతుందన్న అహంకారాన్ని వీడాలి. దేవుని వాక్యం యెడల తన్నుతాను తగ్గించుకున్న వారందరూ ధన్యులే. ఆశీర్వాదానికి అర్హులే. ఇది లేఖన సత్యం. అందులో మమ్మల్ని ఉంచి తన వాక్యంలో దినదినాభివృద్ధి చేస్తూ విజయో త్సవంతో ఊరేగిస్తూ వాక్యపు సువాసన మా ద్వారాను వెదజల్లజేస్తున్న దేవునియెడల మేమెల్లప్పుడు కృతజ్ఞులమే. దేవునియెడల మేం నేర్చుకున్నదే 'క్రైస్తవనాడు' ద్వారా మీ అందరికీ చేరవేస్తున్నాం. అందుకు 'దేవునికి స్తోత్రము'.

**భాషలను బట్టి అతిశయింపక వాటిని ఇచ్చిన దేవునిబట్టి అతిశయించుట మేలు. ప్రపంచంలో బైబిలు తర్జుమాకాని లిపిగల భాషలున్నట్లు వింటుంటాం. ఆయా భాషల్లోను బైబిలు తర్జుమా అయ్యేట్లు మన ప్రార్థనాసహకారాలందాలి. అది దేవునికి ఇష్టమైన కార్యాము. అట్టి వారముగానే మనందరం ఉండాలన్నదే మా కోరిక. మనుష్యులకివ్వబడిన భాషల్లో ఓ భాషను దేవభాషగా మార్చేందుకు, అనేకులను ఒప్పించేందుకు ప్రయాసపడుట అనవసరం. దేవుడు పలికితే యేసు చెంతనున్న వారు ఉరిమిందను కున్నారని' బైబిల్లో వ్రాయబడింది గమనిచండి. ఉరుముది ఏ భాష? ఆ భాషకు అక్షరాలేంటి? దేవునికో భాష ఉందంటూ వృధా ప్రయాసపడువారు చెప్పాలి.**

**❑ బైబిలును బైబిలుగానే చదవాలి.. గ్రహించాలి.. బోధించండి! ❑ తెలియని వాటిని ప్రశ్నించి అడిగి తెలుసుకోవాలి.. తెలుసుకున్నది తెలియని అనేకులను తెలపాలి. ❑ బోధించిన వారెవరైనా.. లోకంలో వారెంతటివారైనా బైబిల్లోగల లేఖనాలకంటే గొప్ప వారుకారన్నది గుర్తించండి. ❑ ఎవరేం చెప్పినా వినాలి.. లేఖనాల్లో వాటిని సరిచూడాలి. అట్టి వారికి దేవుడే తోడు. వారు 'లోకంలో' చిన్నవారైనా 'పరలోక కార్యాలు' చేయుటలో 'మిన్న' అయిన వారు. అందుక్కారణం... "అద్వితీయ సత్యదేవుడవైన నిన్నును (తండ్రి) , నీవు (తండ్రి) పంపిన యేసుక్రీస్తు (వాక్యము) ను 'ఎరుగుటయే' నిత్యజీవము అన్న యేసు మాటే. యేసుద్వారా పరలోక సంబంధ నిత్యజీవం పొందుచున్న వారికి ఇహ లోకంలో కొదువేంటి?**

7 **క్రైస్తవనాడు** 1-15 ఆగస్టు 2015
ఆధ్యాత్మిక, సామాజిక వార్తా పక్షపత్రిక

# చల్లబడిన..చచ్చుబడిన సేవలు!




**వి**శాఖలోనే కాదుగాని రాష్ట్రంలో చాలామంది ఈ కోవలో ఉన్నారని బలంగా విన్పిస్తోంది. విదేశీ దొరల డబ్బు ప్రవాహంలా వచ్చినంత వరకు ఆస్తులను కూర్చుకొని, కాస్తో కూస్తో సేవంటూ రకరకాలుగా ఖర్చులు చేసిన మినిస్ట్రీలెన్నో ఇప్పుడు చతికిలబడ్డాయి. సేవల్లో చల్లబడ్డాయి.. చచ్చుబడిపోయాయి. అప్పుడు కూర్చుకొన్న ఆస్తులు ఏమాత్రం తరగనీయకుండా సేవంటూ ఇప్పుడు పబ్బం గడిపేస్తున్నారు. ఇప్పటికీ పట్టు వదలకుండా విదేశీ, స్వదేశీయుల దగ్గర దండుకొనేందుకే ప్రయాసపడుతున్నారని వింటున్నాం. ప్రస్తుతానికి వీరు అప్పట్లో కూర్చుకొనే ఆస్తులమ్మితే చాలు, వీరి జీవితకాలమంతా సేవ చేయొచ్చు అని చెప్పుకున్న కాపర్లూ ఎక్కువగానే ఉన్నారు. మరి కొందరైతే అలా ఆస్తులమ్మి కుమారులకిచ్చి వ్యాపారాలు వెలగబెతున్నవారేగాక వ్యాపారాల్లో దివాళా తీసినవారూ ఉన్నారని తెలుస్తోంది. ఈ కోవలో విశాఖ, కాకినాడల్లోను మినిస్ట్రీ నడిపేవారున్నారని బహిరంగంగానే ఆ మినిస్ట్రీలను గురించి మాట్లాడుతున్నారు. మరో రకం క్రైస్తవనాయకులైతే ప్రక్క ప్రక్కనే దొరల సొమ్ముతో 'ఎకరాల కొలదీ' భూములు కొన్నారనీ చెప్పుకుంటున్నారు. చర్చి పేరున ఆరాధనా స్థలాన్ని ఓచోట కొంత కాలం దేవుడు చెప్పాడని నడిపిన వారూ ఉన్నారు. తర్వాత దాన్ని ఖాళీ చేసి మునుపటి స్థలంలోగల కట్టడాన్నే కొంచెం మార్పు చెందించి వాడుతున్నారని చెబుతున్నారు. దేవుడు చెప్పిన స్థలమంటూ ఒకసారి ఒకచోట, దేవుడు చూపారంటూ మరలా పాత చోటే ఆరాధన జరుపుతున్న వారు విశ్వాసుల్లో కొందర్ని అమాయకుల్ని చేసి బురిడీ కొట్టించి తమ పబ్బం గడుపుకొనే వారు కాదా? అంటూ ప్రశ్నిస్తున్నారు. దేవుని పేరు చెబుతూ ఇట్టి మోసాలకు పాల్పడే వారు క్రైస్తవులు కానేరరంటూ బహిరంగ చర్చలు రాష్ట్రంలో అనేక ప్రాంతాల్లో జరుగుతున్నాయి. అవి రానున్న రోజుల్లో క్రైస్తవ్యానికి మరింత బలం చేకూరుస్తాయని బైబిల్లో పట్టున్న వారు ఆనందాన్ని వ్యక్త పరుస్తున్నారు.

చల్లబడిన.. చచ్చుబడిన సేవల్లోనున్న మినిస్ట్రీల వివరాలు, ఆయా నాయకుల ఫొటోలతో సహా ప్రచురిస్తూనే ఉన్నాం. బైబిల్లో ఏం వ్రాయబడిందో, వారెలాంటి సేవలు వెలగబెట్టారో కూడా వివరిస్తున్నా. ఎందువల్ల వారి సేవలు అలా భ్రష్టుపట్టిపోయాయో, అందుక్కారణమేంటో కూడా అందరికీ తెలియాలి. తద్వారా మిగిలిన వారు సక్రమసేవ చెయ్యాలి. ఇదే అనేకమంది బైబిల్లో పట్టున్న వారి ఆశ. మా కోరికా అదే. దేవుడు మా అందరి కోరికను మునుపటివలే వెంటనే తీర్చును గాక!

**సంచలనం!**
ఆర్టికల్స్!
చదవండి! అనేకులతో పంచుకోండి!! మరింత విస్తరించేట్లు మీ కుటుంబ ప్రార్థనల్లో గుర్తు చేసుకోవాలని కోరుతున్నాం.
- ఎడిటర్

# ఆరాధన ఆదివారమేనా....?!

**❑ నామకార్థపు ఆరాధనలు**
**❑ పారంపర్య ఆచార వ్యవహార సంబంధ ఆరాధనలు**
**❑ రోజులు,నెలలు, సంవత్సరాల పేరున ఆరాధనలు**
**❑ పండుగలు, పబ్బాలు అంటూ జరిపే ఆరాధనలు ఇకపైనైనా వీడండి**

**క్రై**స్తవుల్లో ఆరాధన విషయంలో అనేక నమ్మకాలున్నాయి. ఒకరోజని ఒకరు, మరోరోజని మరొకరు. కాదు, ఇంకో రోజని కొందరు. ఇలా తర్జనభర్జనలెన్నో జరుగుతున్నాయి. ఆమాత్రం ఈ మాత్రం బైబిల్ పరిజ్ఞానంకలవారు ఈ విషయంలో గలిబిలికి లోనుకాకపోవచ్చు గాని విశ్వాసులు మాత్రం గలిబిలికి లోనౌతున్నారనుట నిర్వివాదం. తమ పేర్లకు ముందు రకరకాల బిరుదులతో ప్రసంగాలు చేస్తున్న ఘనులన్పించుకుంటున్న బోధకులెందరో తమ బోధలవల్ల ఈ విషయంలో మరింత గలిబిలి పరుస్తున్నారు. ఏదో ఓ రోజని నిర్ణయించుకొని, అందు ఓ నాలుగు గంటలు ఆరాధన అంటూ వెళ్లి అందు దేవుని వాక్యానికి అతి తక్కువ సమయం కేటాయిస్తున్న వారెందరో ఉన్నారు. ఇంతకు దేవున్ని ఏదో ఒక రోజు కొంత సమయం ఆరాధించుటకు వెళ్ళుట మంచిదా? లేక ప్రతిదినం అవకాశం దొరికినప్పుడల్లా వాక్యాన్ని ఎరుగుతూ.. అందుకు అనుకూలంగా జీవిస్తూ.. తమని ఎరిగినవారందర్ని ప్రభువు యొద్దకు నడిపించుటకు శక్తిలోపం లేకుండా ప్రయత్నించుట మంచిదా? ఇదే గదా మంచిది. దేవుడు మననుండి ఆశించే ఆరాధనంటే ఇదే గదా! ఇట్టి ఆరాధన క్రైస్తవులైనవారందరూ మరణ పర్యంతము చేయబద్ధులైయున్నారు. -బ్రదర్ వైకెయార్

# అజాగ్రత్త

(5వ, పేజీ తరువాయి) నీకున్న దానిలో ఆలోచించి ఖర్చుపెడితే అప్పులెందుకవుతాయి? వడ్డీలు, చక్రవడ్డీలు కట్టలేక రుణభారముతో క్రుంగిపోయి ఆత్మహత్యలు చేసుకుంటారు. దేవుడనుగ్రహించిన ఆరోగ్యమైనా ఐశ్వర్యమైనా ఆశీర్వాదమైనా శ్రద్ధగా కాపాడుకోవాలి. దేవునియందు భయభక్తులు కలిగియుంటే దేవుడు జ్ఞానమిస్తాడు. నీవు ప్రార్థన చేసి దేవుని సహాయం వేడుకుంటే దినదిన జీవితములో ఏ విధముగా నడుచుకోవాలో పరిశుద్ధ గ్రంథము నీకు ఉపదేశిస్తుంది. కొందరు దేవుని సేవ చేస్తున్నామంటూ కుటుంబమును నిర్లక్ష్యము చేస్తారు. ఇంట్లో వంట చేయరు. భర్తను పిల్లలను అలక్ష్యము చేస్తారు. నీ అజాగ్రత్తయొక్క చేదుఫలము తప్పక అనుభవిస్తావు. దేవుడు నీకిచ్చిన కుటుంబ విషయము శ్రద్ధకలిగియుండాలి. నీ సంతానము దీవింపబడాలని ప్రార్థన చేయాలి. జ్ఞానవంతురాలు తన ఇల్లు కడుతుందని మూఢురాలు తన చేతులతో ఊడబెరుకుతుందని వాక్యము బోధిస్తుంది. దుర్దినములు రాక మునుపే జాగ్రత్త వహించి శ్రద్ధతో బాధ్యత కలిగిన తల్లిగా, గృహిణిగా నీ బాధ్యతలు సక్రమముగా నిర్వహించాలి.

కొన్ని కోట్ల రూపాయలు ఖర్చుపెట్టి ఎంతో ప్రణాళికతో దాదాపు 3వేల మంది ప్రయాణికులు ప్రయాణించే విధముగా అన్ని సౌకర్యములతో అన్ని హంగులతో టైటానిక్ ఓడను నిర్మించారు. అది సముద్రములో వెళు తున్నప్పుడు ముందు పెద్ద మంచుకొండ ఉంది జాగ్రత్త అని నిపుణులు హెచ్చరించారు. అయినా ఓడను నడిపించే పైలట్ దేవుడు తలచుకున్నా ఈ టైటానిక్ షిప్ ఏనాడు మునిగిపోదు; అంత పకడ్బందీగా దీనిని నిర్మించామని ధైర్యముగా ముందుకు వెళ్లాడు. హెచ్చరికను నిర్లక్ష్యము చేసి ముందుకు వెళ్లి మంచుకొండను ఢీకొట్టగానే ఓడ బ్రద్దలై సముద్రపు నీరు ఓడలోనికి ప్రవేశించి అందులో ప్రయాణించే 3000 మంది ప్రయాణికులు ప్రాణాలు కోల్పోయారు. ఒకరి అజాగ్రత్తవలన అనేకులకు ప్రాణనష్టము కలిగింది. నీ అజాగ్రత్త వలన నీ కుటుంబము పాడవుతుంది. సంఘమునకు కీడు కలుగుతుంది. కాబట్టి ఎల్లప్పుడు దైవభయము కలిగి జాగ్రత్తగా నడుచుకోవాలి. అజాగ్రత్త, అలక్ష్యము నీలో నుండి తొలగించుకోవాలి.

పాత నిబంధన గ్రంథములో ఏశావు అజాగ్రత్త ద్వారా దేవుని ఆశీర్వాదములు కోల్పోతాడు. జ్యేష్ఠత్వపు హక్కు కోల్పోయాడు. ఇస్సాకు తన జ్యేష్ఠ పుత్రుడైన ఏశావును దీవించడానికి ఇష్టపడి – ఏశావుతో నా కొరకు వేటాడి మంసము తెచ్చి రుచికరమైన భోజనము వడ్డించమంటాడు. కాని ఏశావు నిర్లక్ష్యముగా ఉన్నాడు. తండ్రి దీవిస్తే అది ఎప్పటికి ఆశీర్వాదమనే జ్ఞానము అతనికి లేదు. తండ్రి కోరిక మేరకు వేటాడి తండ్రికిష్టమైన ఆహారము సిద్ధపరిస్తే ఏశావు దీవింపబడేవాడు. అతని సహోదరుడైన యాకోబు తల్లి సహాయముతో తండ్రికిష్టమైన వంటకము వండుకొని ఏశావువలె కనబడుటకు గొఱ్ఱె చర్మము కప్పుకొని వస్తాడు. తండ్రి తడిమి చూసి యాకోబును ఏశావనుకొని అతనిని అంతకుముందు చిక్కుడుకాయల వంటకము నాశించి తన జేష్ఠత్వపు హక్కు కోల్పోయాడు.

**"ఒకనాడు యాకోబు కలగూరవంటకము వండుకొనుచుండగా ఏశావు అలసినవాడై పొలములోనుండి వచ్చి – నేను అలసియున్నాను; ఆ యెఱ్ఱ యెఱ్ఱగానున్న దానిలో కొంచెము దయచేసి నాకు పెట్టుమని అడిగెను; అందుచేత అతని పేరు ఎదోము అనబడెను. అందకు యాకోబు – నీ జ్యేష్ఠత్వము నేడు నాకిమ్మని అడుగగా ఏశావు నేను చావబోవుచున్నాను గదా. జ్యేష్ఠత్వము నాకెందుకనెను. యాకోబు – నేడు నాతో ప్రమాణము చేయుమనెను. అతడు యాకోబుతో ప్రమాణముచేసి అతనికి జ్యేష్ఠత్వమును అమ్మివేయగా యాకోబు ఆహారమును చిక్కుడుకాయల వంటకమును ఏశావు కిచ్చెను; అతడు తిని, త్రాగి లేచిపోయెను. అట్లు ఏశావు తన జ్యేష్ఠత్వమును తృణీకరించెను."**

– (ఆదికాం. 25:29-34).

ఒకపూట కూటి కొరకు తన జ్యేష్ఠత్వ హక్కును అమ్ముకున్న ఏశావులాంటి భ్రష్టుడు, వ్యభిచారి ఉండునేమో అని జాగ్రత్తగా చూసుకోవాలని వాక్యము హెచ్చరిస్తుంది.

**"మీలో ఎవడైనను దేవుని కృపను పొందకుండ తప్పిపోవునేమో అనియు, చేదైన వేరు ఏదైనను మొలిచి కలవరపరచుటవలన అనేకులు అపవిత్రులై పోవుదురేమో అనియు, ఒక పూట కూటికొరకు తన జ్యేష్ఠత్వపు హక్కును అమ్మివేసిన ఏశావువంటి భ్రష్టుడైనను వ్యభిచారియైనను ఉండునేమో అనియు, జాగ్రత్తగా చూచుకొనుడి. ఏశావు ఆ తరువాత ఆశీర్వాదము పొందగోరి కన్నీళ్లు విడుచుచు దాని కోసరము శ్రధతో వెదకినను, మారుమనస్సుపొంద నవకాశము దొరకక విసర్జింపబడెనని మీరెరుగుదురు."**

– (హెబ్రీ 12:15-17).

దేవుడు యాకోబును ప్రేమించి ఏశావును ద్వేషించాడని వాక్యములో ఉంది. యాకోబు మోసగాడు, అన్నను తండ్రిని మోసగించాడు. దేవుడెందుకు యాకోబును ప్రేమించాడు అని ఆలోచిస్తే యాకోబు దేవుడిచ్చిన అవకాశమును అజాగ్రత్త చేయకుండ తెలివిగా వాడుకున్నాడు. ఏశావు అజాగ్రత్తతో ఉన్న అవకాశములు పోగొట్టుకొని ఆశీర్వాదములు కోల్పోయాడు. కాబట్టి అన్ని విషయములలో జాగ్రత్తగా ఉండాలి. దేవుడు నీకిచ్చిన ప్రతి అవకాశమును శ్రద్ధగా వినియోగించుకోవాలి. జాగ్రత్తగా దేవుని వెదకాలి. అప్పుడు సర్వశక్తుడైన దేవుడు నిన్ను ఆశీర్వదిస్తాడు.

**"నీవు జాగ్రత్తగా దేవుని వెదకినయెడల సర్వశక్తుడగు దేవుని బతిమాలుకొనినయెడల నీవు పవిత్రుడవై యథార్థవంతుడవైనయెడల నిశ్చయముగా ఆయన నీయందు శ్రద్ధ నిలిపి నీ నీతికి తగినట్టుగా నీ నివాసస్థలమును వర్థిల్లజేయును. అప్పుడు నీ స్థితి మొదట కొద్దిగా నుండినను తుదను నీవు మహాభివృద్ధి పొందుదువు."**

– (యోబు 8:5-7).

# సత్యమేంటో తెలిపేందుకు...!

**❑ 'క్రైస్తవనాడు' వెరువదు ❑ అనవసరంగా ఎవరిపై నింద వేయదు.. నేరం మోపదు.**

దేవుని వాక్యమే సత్యము అన్న బైబిలే నీ (దేవుని) వాక్య సారాంశమే సత్యము అన్నది. వాక్యపు విశ్లేషణ చేసేందుకు లోకజ్ఞానమే చాలదు. దైవాత్మ తోడుండాలి. అనుభవజ్ఞానము కలిగుండాలి. అందుకు తగ్గ జీవితమూ ఉండాలి. లేకుంటే ఆ వాక్యము విన్న వారిలో ఫలించదు. చెట్టు తానో పేరున మనచే పిలవబడుచూ అందుకు తగ్గ ఫలాలనిస్తుంది. అందు విత్తనాలెన్నో ఉండి అవీ అందుకు సంబంధించిన చెట్లుగా పెరిగి పెద్దవై అదేరీతిన ఫలిస్తాయి. లోకంలో ఓ చెట్టే అలా ఉంటే పరలోకవారసులమని చెప్పుకొనే మనమెలా ఉండాలి?

ఆలోచించాలి! అందువల్ల మనం వాక్యసారాంశాన్ని బ్రతుకున చూపగలిగితే మనచే చెప్పబడిన ప్రతి దైవవాక్య వివరణా ఫలిస్తుంది. అనేకులను మారుస్తుంది. మరనేకులను ఆలోచింపజేస్తుంది. దేవుడు మన నుంచి కోరేదదే సుమా!

'క్రైస్తవనాడు' సత్యమేంటో తెలిపేందుకు వెరవదు. అంతకుముందే పెద్ద పెద్ద బోధకులని పిలవబడేవారు చెప్పింది అసత్యమని ఎరిగితే ఖండించుటకు వెనుదీయదు. సత్యమేంటో పాఠకులకు నిర్ద్వందంగా తెలుపుతుంది. అందు తన మన తేడాలుండవు. అసత్యముతో పబ్బంగడుపుతు 'లోకాన్ని' దాని ఆశలతో సంపాదించుకొంటున్న వారిని తన రచనలతో నిలబెట్టి ప్రశ్నిస్తుంది. సరిచేసుకోమని చెబుతుంది. అందుక్కారణం.... దేవుని వాక్యము అసత్యముగా ప్రజలకు చేరితే, అది నమ్మిన అనేకులు నరకానికి చేరుతారన్న బైబిలు సారాంశమే మాచే అలా చేయిస్తుంది. సరిచేసుకొనుటే క్రైస్తవలక్షణం. అలా సరిచేసుకున్న వారెందరోగలరు. వారిని బట్టి దేవునికి స్తోత్రములు చెబుతున్నాం. వారికీ అభినందనలు తెలుపుతున్నాం. అంతేగాని వారి పంచనజేరి నరలోకంలో అదీ ఇదీ సంపాదించేద్దామన్న లోకాశలు మాకులేవు. తద్వారా మా పబ్బం గడుపుకోవాలన్న 'దురాశ' అంతకంటే లేదు. మాకున్నదల్లా దేవుని సత్యమును ఉన్నదున్నట్లు వివరించుట. అంతకుముందే అందుకనుగుణంగా మా బ్రతుకులను ఆ వాక్య ప్రకారం మలచుకొనుటకు ప్రయత్నించుట. అందుకు నిరంతర సహాయకులైన మన తండ్రియైన దేవుడు, ఆయన ప్రియకుమారుడు మన రక్షకుడైన యేసుక్రీస్తుకు స్తోత్రము చెల్లిస్తున్నాం. మీ ప్రార్థనా సహకారాలూ దానికి తోడై మమ్మల్ని బలపరుస్తున్నాయి. 'క్రైస్తవనాడు'కు తద్వారా మాకు, పాఠకులైన మీకు అట్టి ఆశీర్వాదాలు పొందుటకు కారణభూతుడు మన ప్రభువైన యేసుక్రీస్తు వారే. అందుకు 'దేవునికి స్తోత్రము'.

**–ప్రేమతో బ్రదర్ వై.కనకరాజు**

The fear of the Lord is the beginning of wisdom.. Prov. 9:10

## St. Luke's School of Nursing - Estd. 1988

(Recognised by Govt. of A.P., Andhra Pradesh Nurses and Midwives Council & Indian Nursing Council, New Delhi.)

Course offered : General Nursing & Midwifery (Female)
Duration : 3 1/2 years Medium : English
Eligibility : A pass in Intermediate or equivalent (10+2/PDC/ VHSE/ HSE) with 40% marks/ State Open School Recognised by State Govt. and National Institute of Open School (NIOS) Recognised by Central Govt./Registered ANM/Inter MPHW (F) Vocational Course with pass in Bridge Course with Bi.P.C.
Age : 17-35 years (relaxation of 3 years in case of SC& ST applicants) Candidate should be medically fit

## St. Luke's College of Nursing - Estd. 2004

(Recognised by Govt. of A.P., Andhra Pradesh Nurses and Midwives Council & Indian Nursing Council, New Delhi, Affiliated to Dr. NTR University of Health Science, Vijayawada)

Course offered : B.Sc Nursing (Female)
Duration : 4 years Medium : English
Eligibility : A pass in Intermediate / 10+2 (With Physics, Chemistry and Biology as optional subjects with English) with 45% Marks (PCBE)/Inter MPHW (F) Vocational Course with pass in Bridge Course with Bi.P.C/AP Open School Society.
Age : 17-35 years (relaxation of 3 years in case of SC& ST applicants) Candidate should be medically fit

**# 49, Daspalla Hills, Visakhapatnam-3, Tel: 0891-2565364, Fax: 6616414, Cell: 9948341493, 9848199414, www.stlukesindia.org, Email: admin@stlukesindia.org**

## Smt. Vijaya Luke College of Nursing - Estd. 2006

(Recognised by Govt. of A.P., Andhra Pradesh Nurses and Midwives Council & Indian Nursing Council, New Delhi, Affiliated to Dr. NTR University of Health Science, Vijayawada)

Course offered : B.Sc Nursing (Male & Female)
Duration : 4 years Medium : English
Eligibility : A pass in Intermediate / 10+2 (With Physics, Chemistry and Biology as optional subjects with English) with 45% Marks (PCBE)/Inter MPHW (F) Vocational Course with pass in Bridge Course with Bi.P.C/AP Open School Society.
Age : 17-35 years (relaxation of 3 years in case of SC& ST applicants) Candidate should be medically fit.

**# 30-12-13, Ranga Street, Dabagardens, Visakhapatnam - 20, Tel: 6631625, 6691275 Cell: 9848126625 Email: vijayalukecollegeofnursing@gmail.com**

### SALIENT FEATURES

- Innovative curriculum based on the INC syllabus
- Learning resources and academic support
- Personal academic counselling
- Clinical practice at Govt. & Corporate Hospitals
- Community field training at rural and urban health centers
- Library of reference books, nursing journals and magazines
- Fully Equipped Practical Labs.
- Exclusive International Faculty from International Training Center, Indiana, USA to Teach English.
- Hostel facility - All rooms with sea view.
- Hygienic and homely food cooked and served at the hostel.
- Round-the-clock security.
- Closed circuit recording cameras for 24-hour surveillance.

ST. LUKE'S MINORITY EDUCATIONAL SOCIETY
*Build your career as you rebuild other's lives!*

## బిషప్ డా. జె. ప్రభుదాస్ గారు



ఇకపై అందుబాటులో ఉండే ఇతర జిల్లాలు..!

**విశాఖలో - మొదటి మంగళవారం**

**విజయవాడలో - మొదటి శుక్రవారం**

సికింద్రాబాద్‌లో ప్రతీ గురువారం ఎప్పటివలె అందుబాటులో ఉంటారు !

Serve by Love — Upgrade by learning

## INA THEOLOGICAL OPEN UNIVERSITY

AUTONOMOUS

*Studies & Research*

**ఐయన్ఏ థియొలాజికల్ ఓపెన్ యూనివర్సిటీ**

సికింద్రాబాద్ నందు INA యూనివర్సిటీ తరఫున BD క్లాసులు జరుగుచున్నవి.

మీరే ప్రాంతం వారైనా నెలకి **'ఒకరోజు'** క్లాసులకు హాజరైతే చాలును!

**28** నెలల తర్వాత 'ప్రభుత్వ గుర్తింపు పొందిన' INA ఓపెన్ థియోలజికల్ యూనివర్సిటీ నుండి 'సర్టిఫికెట్' ఇవ్వబడుతుంది.

మీరు దైవసేవలో ఉన్నయెడల మీ సంఘాల్లో **'వివాహములు'** చేయుటకు **'చట్టపరమైన' 'EPISCOPALIAN'** ఆర్డినైజ్డ్ మినిస్టర్‌గా అధికారం కల్పించబడును.

అవసరత కల్గిన వారు వెంటనే సంప్రదించగలరు సెల్: 900039371

సికింద్రాబాద్ ఆఫీస్‌లో ప్రతి గురువారం :
8-3-101, 2nd బజార్, రైల్వేస్టేషన్ రోడ్, సికింద్రాబాద్ - 500003.

మిగతా రోజుల్లో... తెనాలిలో :
10-93-6/1, అమరావతి ప్లాట్స్, చెంచుపేట్, తెనాలి-2, గుంటూరు జిల్లా.

**లోకోక్తి:** తాను పుట్టిన నేలని, దేశాన్ని ప్రేమించలేని వాడు దేన్నీ ప్రేమించలేడు అదే మాతృభూమి గొప్పతనం. -సుభాష్ చంద్రబోస్

క్రైస్తవులకు, సీనియర్ సిటిజన్స్‌కు రుణములపై ప్రత్యేక రాయితీ!

## అమృత వర్షిణి మ్యాక్స్ లిమిటెడ్

సేవింగ్స్ & క్రెడిట్ సొసైటీ

మరిన్ని వివరములకు సంప్రదించండి.
ఫోన్ : 0891-6002999



డైరెక్టర్
సిహెచ్. ప్రభాకర్

## అమృతవర్షిణి

మ్యూచువల్లీ ఎయిడెడ్ కో - ఆపరేటివ్ త్రిఫ్ట్ అండ్ క్రెడిట్ సొసైటీ లిమిటెడ్

రిజిష్టర్డ్ నెం. AMC/VSP/DCO 2012/3008 — ఫోన్ : 0891-6002999

- మెంబర్లుగా చేర్చుకోబడును.
- డిపాజిట్లు స్వీకరించబడును.
- డిపాజిట్లపై నెలసరి ఆదాయం/
- పెన్షన్ పొందవచ్చును.
- డిపాజిట్లపై, భూములపై, బంగారు ఆభరణములపై రుణాలు ఇవ్వబడును.

| కాలం | వడ్డీ (%) |
|---|---|
| 12 నెలలు | 12 % |
| 24 నెలలు | 13 % |
| 36 నెలలు | 13.5 % |
| 48 నెలలు | 14 % |
| 60 నెలలు | 15 % |

సంప్రదించండి : ఆఫీస్ : ప్లాట్ నెం. 401, బొచ్చా స్క్వేర్. 5వ, అంతస్తు, బిర్లా జంక్షన్, మురళీనగర్, విశాఖపట్నం. ఫోన్ : 0891-6002999



Printed ,Published , Edited and Owned by Y.Kanaka Raju, 18-441/5, Laxmi Swathi Residency, 204, Santha Palem, China Gadili, Old dairy farm (Po), Visakhapatnam - 530 040, Andhra Pradesh. Ph : 9346960601,9490266640. E-mail: y_kanakaraju1@yahoo.co.in., Printed at JC Printers, China Gadili, Visakhapatnam - 40.